


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం — ద్వి భాషా దినపత్రిక — ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 157 | శనివారం 14 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 157 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 14 SATURDAY february 2026 PAGES : 8 Rs :2-00


## ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ

- బకాయిలపై అధికార, విపక్షాల పరస్పర విమర్శలు: ప్రభుత్వ తీరుపై మండిపడ్డ విపక్ష నేత బొత్స
- బొత్స తీరును తప్పు పట్టిన మంత్రి లోకేశ్: నిరసనగా వైసిపి సభ్యుల వాకౌట్



అమరావతి,: ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ సాగింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరగింది. బకాయిలు చెల్లిచడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విపక్ష వైసిపి సభ నుంచి వాకౌట్ చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అసత్యాలు మాట్లాడుతుందంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్అయ్యారు. తమకు వాకౌట్ చేయటం ఫ్యాషన్ అని కొందరు మాట్లాడుతు న్నారని.. అది ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెప్తే వినాలని.. అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రశ్నకి ప్రభుత్వం నుంచి సరైన సమాధ్యానం రాకాపోవడంతో సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ అయ్యారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ 'రూ.8500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. ఇప్పటికి కేవలం రూ.700 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఇంకా రూ.7800 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. వైఎస్ జగన్ హయాంలో ఎప్పటి బకాయిలు అప్పుడే చెల్లించారు. కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టింది' అని అన్నారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ?'అసలు మేం బకాయిలు పెట్టలేదని వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్తున్నారు. ఏ క్వార్టర్ కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అవాస్తవం. ఇప్పటి వరకు రూ.1859 కోట్లు చెల్లించాం. ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు పూర్తిగా చెల్లించాం. కాలేజీలకు ఇప్పటికే చెల్లింపులు చేసిన విద్యార్థులకు వారి ఖాతాల్లోకి నగదు వేస్తాం. గతంలో కొన్ని తప్పుడు విధానాల్లో అప్పటి ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అన్నింటినీ అధిగమించి ముందుకు వెళ్తున్నాం' అని చెప్పారు. విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 'గత ప్రభుత్వ హయాంలో నాలుగు వేల కోట్లు బకాయి ఉందని చెప్పటం అవాస్తవం. ఎన్నికల కోడ్ రావటంతో ఒక్క క్వార్టర్ మాత్రమే బాకాయి పెట్టాం. అది కూడా అప్పటి ప్రతిపక్షం ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయటం వల్ల మాత్రమే పెండింగ్ పెట్టాల్సి వచ్చింది. అసలు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విపక్షనేత బొత్స గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెప్పిన దానిలో నిజం లేదు. మేము అన్నీ రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నాం. విద్యాశాఖ మంత్రిగా వాస్తవాలు చెప్పే హక్కు మాకుంది. గత ప్రభుత్వం 4064.59 కోట్లు బకాయలు పెట్టి వెళ్ళింది. నేను మాట్లాడిన దానికి అన్నీ ఆధారాలు సభ ముందు ఉంచుతాం అని అన్నారు.

## తిరుమలలో అపచారాలకు నాటి పాలక మండలే కారణం: పవన్ కల్యాణ్

**రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాలకు రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటన**



అమరావతి: పాలక మండళ్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే దేవాలయాల్లో ఎలాంటి అపచారాలు, తప్పులు జరగవని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల వంటి పుణ్యక్షేత్రంలోనే ఎన్నో అపచారాలు జరిగాయని, నాటి పాలక మండలి సరిగ్గా పనిచేసి ఉంటే ఆ పరిస్థితి వచ్చేది కాదని ఆయన విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ఆలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు. శుక్రవారం సచివాలయం నుంచి శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "మన ఆలయాలు నాగరికతకు, సంస్కృతికి, వారసత్వానికి చిహ్నాలు. వాటి పరిరక్షణ మనందరి బాధ్యత. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో ఆలయాల అభివృద్ధికి, ధర్మ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాం," అని అన్నారు. అరుణాచలంలో మాదిరిగా శ్రీకాళహస్తిలోనూ గిరిప్రదక్షిణ చేయాలన్న కోరిక తనకు ఉందని, త్వరలోనే క్షేత్రాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. దేవాదాయ శాఖ సహకారంతో రూ.40 కోట్లకు పైగా నిధులతో 22 ప్రధాన దేవాలయాలకు రహదారి వసతి కల్పిస్తున్నామని తెలిపారు. కోటప్పకొండ, వాడపల్లి సహా అనేక క్షేత్రాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం గిరిప్రదక్షిణ మార్గంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని చెప్పారు. అరుణాచలం తరహాలో ప్రతి పౌర్ణమికీ శ్రీకాళహస్తిలో కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించాలని నూతన పాలక మండలికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ఆలయ ఈవో బాపిరెడ్డి, ఇతర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## కేశవపట్నం-పాపయ్యపల్లె రహదారిపై బ్రిడ్జి నిర్మాణానికి సర్వే ప్రారంభం



శంకరపట్నం

కేశవపట్నం గ్రామం నుంచి పాపయ్యపల్లెకు వెళ్లే ప్రధాన దారిలో బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి సర్వే పనులు ప్రారంభమయ్యాయి. ఏళ్లుగా ఈ మార్గంలో వాగు/వంక దాటే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఇది ఊరటనిచ్చే పరిణామం. సంబంధిత శాఖ ఇంజినీర్లు, సిబ్బందికు చేరుకుని రహదారి వెడల్పు, నీటి ప్రవాహం, మట్టి స్థితి తదితర అంశాలను పరిశీలించారు. సర్వే పూర్తయ్యాక అంచనా వ్యయం (ఎస్టిమేట్) సిద్ధం చేసి, బ్రిడ్జి డిజైన్‌ను ఖరారు చేయనున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు సులభమవుతాయని, వర్షాకాలంలోనూ రవాణా అంతరాయం లేకుండా సాగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు పంటల తరలింపులో సమయం, ఖర్చు తగ్గుతాయని పేర్కొన్నారు. అధికారులు మాట్లాడుతూ, సర్వే నివేదికను త్వరగా ఉన్నతాధికారులకు సమర్పించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేశవపట్నం సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ ఇరు గ్రామాలకు రాకపోకలు సులువుదాయంగా అవుతాయని అన్నారు రైతులుమహిళలు విద్యార్థులు సంతోషం వ్యక్తపరిచారు రాకపోకలు సులభదాయక అవుతాయని సంతోషం వ్యక్తపరిచారు

## హైదరాబాద్‌లో అక్రమ సరోగసీ రాకెట్... లేడీ డాక్టర్ ను అరెస్ట్ చేసిన ఈడీ




హైదరాబాద్,: హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన అక్రమ సరోగసీ రాకెట్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక చర్యలు చేపట్టింది. ఈ కేసుకు సంబంధించి మనీలాండరింగ్ ఆరోపణలపై డాక్టర్ అడుతూరు నమ్రత అలియాస్ పచ్చిపల్లి నమ్రతను శుక్రవారం అరెస్ట్ చేసింది. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరచగా, ఫిబ్రవరి 26 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ అండ్ రీసెర్చ్ సెంటర్ పేరుతో నమ్రత ఈ అక్రమ దందా నడిపినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. సంతానం లేని దంపతుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి, వారికి సరోగసీ ద్వారా బిడ్డను అందిస్తామని నమ్మించేవారు. అయితే, పేదరికంతో బిడ్డలను పెంచుకోలేని గర్భిణులను ఏజెంట్ల ద్వారా గుర్తించి, పుట్టిన వెంటనే శిశువులను కొనుగోలు చేసేవారని ఈడీ ఆరోపించింది. ఆడశిశువుకు రూ. 3.5 లక్షలు, మగశిశువుకు రూ. 4.5 లక్షలు చెల్లించి, వారిని సంతానం లేని దంపతులకు అమ్మేవారని దర్యాప్తులో వెల్లడైంది. ఈ రాకెట్‌పై గతంలోనే హైదరాబాద్ గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో చీటింగ్, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి అభియోగాలపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆ కేసుల్లో 2025 నవంబర్‌లో బెయిల్‌పై విడుదలైన ఆమె, మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టిన ఈడీ విచారణకు సహకరిం చకపోవడంతో తాజాగా పీఎంఎల్ఏ చట్టం కింద అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని ఆసుపత్రి లైసెన్సు రద్దు కాగా, విశాఖపట్నం కేంద్రంగా ఈ దందాను కొనసాగించినట్లు ఈడీ గుర్తించిం ది. దంపతులనే అసలు తల్లిదండ్రులుగా చూపిస్తూ నకిలీ జనన ధ్రువపత్రాలు సృష్టించినట్లు కూడా ఈడీ తెలిపింది. ఈ రాకెట్‌లో ఏజెంట్లు, సబ్-ఏజెంట్ల నెట్‌వర్క్ కీలకంగా వ్యవహరించిందని, దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వివరించారు.

## కొత్తగూడెంలో హంగ్ పరిస్థితి

### సిపిఐకి ఓపెన్‌గా మద్దతు తెలిపిన కెటిఆర్

హైదరాబాద్,: కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో హంగ్ ఏర్పడిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. కొత్తగూడెంలో మాతో కలిసొస్తె సీపీఐకి అన్ కండిషనల్ సపోర్ట్ చేస్తామని కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 60 స్థానాలకు గానూ సీపీఐకి 22, కాంగ్‌స్‌కు 22, బీఆర్ఎస్‌కు 8, బీజేపీ, సీపీఎం పార్టీలకు చెరో స్థానం దక్కింది. మిగతా ఆరు చోట్ల ఇండిపెండెంట్లు విజయం సాధించారు. దీంతో అక్కడ హంగ్ ఏర్పడింది. ఇప్పడు మేయర్ పదవి దక్కాలంటే సీపీఐకి ఇంకా 9 స్థానాలు అవసరం. ఎమ్మెల్యే కూనమనేని ఎక్స్ ఆఫీసియో ఓటుతో పాటు బీఆర్ఎస్ 8 ఓట్లు కలిస్తే కొత్తగూడెం మేయర్ పీఠం సీపీఐకి దక్కే అవకాశముంది. ఇవాళ సింగరేణిని కాంగ్రెస్, బీజేపీలు కలిసి దోచుకుంటున్నాయి. సింగరేణిలో దోపిడిని అడ్డుకోవడంలో మాతో కలిసొస్తే సీపీఐకి మద్దతిస్తామని కేటీఆర్ అన్నారు. ఇవాళ సింగరేణిలో దోపిడీ జరుగుతుంటే కేంద్రంలో ఉన్న బీజేపీ పట్టించుకోవట్లేదు. అంటే ఈ రెండు పార్టీలు కలిసే సింగరేణిని దోచుకుంటున్నాయి. సింగరేణిలో జరుగుతున్న స్కాంలు, దుర్మార్గాలకు అడ్డు కట్ట వేయాలంటే మేం సీపీఐతో కలిసొస్తామని కూనమనేనికి ఓపెన్ ఆఫర్ ఇచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

## కేశవపట్నం గ్రామం ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీటి సమస్య







శంకరపట్నం

కేశవపట్నం గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీటి వసతి లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజూ బస్టాండ్‌కు వచ్చే విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా వేసవికాలంలో ఈ సమస్య మరింత తీవ్రంగా మారిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ పరిధిలో ఉన్న నీటి ట్యాప్‌లు పనిచేయకపోవడం, కూలర్లు లేకపోవడం వల్ల దాహార్తితో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు

నిజామాబాద్,): తెలంగాణ వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. అత్యధిక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ సత్తా చాటుతోంది. నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు సాధించింది.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ అధికార పార్టీ తన హవాను కొనసాగిస్తోంది. మొత్తం ఒక కార్పొరేషన్, 7 మున్సిపాలిటీలకు గానూ.. 4 మున్సిపాలిటీలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. భీంగల్ మున్సిపాలిటీలో మొత్తం 12 సీట్లకు గాను కాంగ్రెస్ - 8,బీఆర్ఎస్ - 4 స్థానాలు గెలుచుకుంది. . బిచ్కుంద మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ - 8, బీఆర్ఎస్ - 2 స్థానాలు దక్కించుకుంది. ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 12 స్థానాలకు గాను కాంగ్రెస్ - 10, బీఆర్ఎస్ - 1, ఇండిపెండెంట్ - 1 స్థానంలో గెలుపొందారు. బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువ వార్డులను సొంతం చేసుకున్నారు. బిచ్కుంద మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 12 వార్డులకు గానూ 10 వార్డుల్లో హస్తం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. బీఆర్ఎస్ 2 వార్డులను మాత్రమే సొంతం చేసుకుంది.వార్డు 1: కాంగ్రెస్ - గోనె హన్మవ్వ,వార్డు 2: కాంగ్రెస్ - చిన్న మారుతి,వార్డు 3: కాంగ్రెస్ - కార్తీక ధర్పల్,వార్డు 4: బీఆర్ఎస్ - బొమ్మల అనితవార్డు 5: బీఆర్ఎస్ - శ్యామల,వార్డు 6: కాంగ్రెస్ - నౌషా నాయక్,వార్డు 7: కాంగ్రెస్ - ముజాహిద్,వార్డు 8: కాంగ్రెస్ - షేక్ గులాం సందానీ,వార్డు 9: కాంగ్రెస్ - ధర్పల్ గంగాధర్,వార్డు 10: కాంగ్రెస్ - మఠం మానస,వార్డు 11: కాంగ్రెస్ - భాగ్యలక్ష్మి,వార్డు 12: కాంగ్రెస్ - సీమ షెట్కర్ గెలుపొందారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం..

హైదరాబాద్,: తెలంగాణలో జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో స్పష్టమైన ఆధిక్యం కనబరుస్తూ, రాష్ట్రంలోని పట్టణ ఓటర్లు తమకే పట్టం కట్టారని నిరూపించుకుంది. మొత్తం 116 మున్సిపాలిటీలకు గాను, కాంగ్రెస్ పార్టీ ఏకంగా 62 చోట్ల విజయం సాధించి జెండా ఎగరేసింది. మరోవైపు, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కేవలం 12 మున్సిపాలిటీలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకుంది. మరో నాలుగు మున్సిపాలిటీల ఫలితాలు వెలువడాల్సి ఉంది. ఈ ఎన్నికల్లో అత్యంత ఆసక్తికరమైన అంశం హంగ్ ఫలితాలు. సుమారు 37 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో, చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. దీంతో ఇండిపెండెంట్లు, ఇతర పార్టీల సభ్యులను తమవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు క్యాంపు రాజకీయాలకు తెరలేపాయి. ఇది రాబోయే రోజుల్లో రాజకీయ వేడిని మరింత పెంచనుంది. మున్సిపాలిటీలతో పాటు ఏడు కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్ పార్టీ తన హవాను కొనసాగించింది. మంచిర్యాల, రామగుండం, నల్గొండ కార్పొరేషన్లలో స్పష్టమైన మెజారిటీ సాధించగా, మహబూబ్‌నగర్‌లో ఆధిక్యంలో కొనసాగుతోంది. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కాంగ్రెస్, సీపీఐ చెరో 22 స్థానాలు గెలుచుకుని సమ ఉజ్జీలుగా నిలిచాయి. మరోవైపు, బీజేపీ తమకు బలమైన పట్టున్న నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఈ రెండు ప్రాంతాలు బీజేపీ సిట్టింగ్ లోక్‌సభ స్థానాలు కావడం గమనార్హం. వార్డుల వారీగా చూస్తే, మొత్తం 2,582 మున్సిపల్ వార్డులకు గాను, శుక్రవారం సాయంత్రం 4:30 గంటల వరకు 2,543 స్థానాల ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో కాంగ్రెస్ 1,325 వార్డులు గెలుచుకోగా, బీఆర్ఎస్ 707, బీజేపీ 260 వార్డుల్లో విజయం సాధించాయి. ఎంఐఎం, ఇండిపెండెంట్లు కలిపి 251 స్థానాలను దక్కించుకున్నారు. కార్పొరేషన్ల పరిధిలోని 414 డివిజన్లకు గాను వెలువడిన 291 ఫలితాల్లో, కాంగ్రెస్ 154, బీఆర్ఎస్ 49, బీజేపీ 34, ఇతరులు 54 స్థానాలు కైవసం చేసుకున్నారు. బుధవారం జరిగిన పోలింగ్‌లో 73 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో 75.88 శాతం, కార్పొరేషన్లలో 66.05 శాతం పోలింగ్ జరిగింది. కాగా, మున్సిపల్ చైర్మన్లు, మేయర్ల ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్‌ను శనివారం జారీ చేయనున్నారు. కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఫిబ్రవరి 16న (సోమవారం) ప్రమాణ స్వీకారం చేసి, అదే రోజు చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మేయర్లు, డిప్యూటీ మేయర్లను ఎన్నుకోనున్నారు.

# మహాశివరాత్రి వేడుకల్లో అప్రమత్తంగా ఉండాలి

## భక్తులకు ప్రశాంత దర్శనం కల్పించాలి: కలెక్టర్ డా. వి.వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (రేపల్లె) ఫిబ్రవరి 13 : మహాశివరాత్రి పండుగ సందర్భంగా శివభక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతతో, సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. భక్తులు శ్రీ బాలకోటేశ్వర స్వామివారిని ప్రశాంతంగా దర్శించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. శుక్రవారం రేపల్లె రెవెన్యూ విభాగంలోని ఆరవపల్లి గ్రామంలో ఉన్న లిశ్రీ బాలకోటేశ్వర స్వామి దేవస్థానంలిలో మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహాశివరాత్రి సందర్భంగా 65 శివాలయాలలో ఉత్సవాలు జరుగుతున్నాయని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా శనివారం ఉదయం కల్లా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే ఆలయాల్లో క్రమబద్ధమైన క్యూ విధానం అమలు చేయాలని, తొక్కిసలాటలు, దొంగతనాలు, విగ్రహాల భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అధిక జనసంచారం ఉన్న ఆలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన నియంత్రణ గదికి సమాచారం అందించాలని సూచించారు. 5 వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు హాజరయ్యే ఆలయాలను గుర్తించినట్లు తెలిపారు. అమర్తలూరు మండలం గోవాడ, రేపల్లె మండలం ఆరవపల్లి, చిన్నగంజాం మండలం సోపిరాల, బాలకోటేశ్వర స్వామి దేవాలయాలు, చందూరు మండలం, కొల్లూరు మండలం కోటిపల్లి శివాలయాలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారులకు అందిస్తున్న ఆహారంలో ఎటువంటి లోపాలు ఉండకూడదు: ఏపీ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీ రెడ్డి



రాయల్ జర్నలిజం( బాపట్ల) ఫిబ్రవరి 13 : చిన్నారులకు అందిస్తున్న ఆహారంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని ఏపీ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీ రెడ్డి అన్నారు. బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం సంబంధిత అధికారులు ఐసిడిఎస్ పరిధిలోని పాతనందాయపాలెం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. అక్కడ చిన్నారులకు అందిస్తున్న ఆహారంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని సూచిస్తూ, పోషకాహార సరఫరా మరియు రికార్డుల నిర్వహణపై క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం పాఠశాలల తనిఖీ సందర్భంగా పలు అవకతవకలు గుర్తించబడినట్లు తెలిపారు. దొడ్డువారిపాలెంలోని ఎంపీపీ పాఠశాలలో భోజనం పాఠశాల ప్రాంగణం వెలుపల సిద్ధం చేయడం గమనించబడిందని అనుమతి లేకుండా ఇలాంటి నిర్ణయం ఎలా తీసుకున్నారని సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై విచారణ జరిపి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సంబంధిత మండల విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. కర్లపాలెం మండలంలోని యాజలి గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ ప్లస్ జూనియర్ కళాశాలలో తనిఖీ చేయగా బియ్యం సరైన విధంగా ఉడకబెట్టకుండా గంజిని వంచుతూ, పోషక విలువ కలిగిన ఫోర్టిఫైడ్ రైస్‌ను గోనె సంచుల్లో వేసి వంచుతున్నట్లు గుర్తించారు. ఈ విధమైన నిర్లక్ష్యంపై వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మెనూ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా పి.వి.పాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల తనిఖీలో తనికి చేయగా గుడ్ల రిజిస్టర్‌ను ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఇప్పటివరకు నమోదు చేయనట్లు గుర్తించామన్నారు. గడువు ముగిసిన రెండు పెట్టెల చిక్కీస్ నిల్వలో ఉన్నట్లు గుర్తించారు. పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 216 మంది ఉండగా, కేవలం 150 మందికే గుడ్లు సిద్ధం చేసినట్లు తేలిందన్నారు. పాఠశాలకు సరఫరా చేసిన గుడ్లు తెలుపు రంగులో ఉండటం గమనించబడిందన్నారు. ఈ అవకతవకలపై గౌరవనీయ సభ్యులు శ్రీ ఈ. లక్ష్మి రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రికార్డ్ అసిస్టెంట్‌పై షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కి ఆదేశాలు జారీ చేశారు.



# ఉద్యోగులకు ఆర్థిక బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు: ఎస్టియు జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాస్




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 13: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఆర్థిక బకాయిలు చెల్లించాలని, పి ఆర్ సి కమిషన్ నియమించి తక్షణమే ఐ ఆర్ (మధ్యంతర భృతి) ప్రకటించాలని, సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలుచేయాలని, ఉద్యోగులు రిటైరైన వెంటనే పెన్షన్ ప్రయోజనాలు కల్పించాలని తదితర డిమాండ్లతో రాష్ట్రోపాధ్యాయ సంఘం బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కి సంఘ పక్షాన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక బకాయిలు చెల్లించాలని సిపిఎస్ స్థానంలో అందరికీ ఆమోదయోగ్యమైన పెన్షన్ విధానాన్ని ప్రకటిస్తామని నాటి కూటమి ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చి ప్రభుత్వం మిన్నకుండి పోయిందని, ఎన్నిసార్లు ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేని పరిస్థితుల్లో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూ మూడు దశల పోరాటానికి పిలుపు నిచ్చిందని మొదటి దశ జనవరి 30వ తేదీన అన్ని మండల తాహసిల్దార్ కార్యాలయాల్లో ప్రాతినిధ్యం చేయడం జరిగిందని, రెండో దశలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ల వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించమని, మూడవ దశలో భాగంగా ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కావున ఉద్యోగులు, ఉపాధ్యాయల, పెన్షనర్ల నుంచి వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణ ఆర్థిక బకాయిలు చెల్లించాలని లేనిపక్షంలో మిగిలిన సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి అమర్నాథ్ మాట్లాడుతూ 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ విధానం అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్టియు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంత వెంకటేశ్వర్లు మాట్లాడుతూపెండింగ్ ఉన్న 4 డీఏ లను ప్రకటించాలని, కేంద్ర ప్రభుత్వం ఆరు నెలలకు ఒకసారి డిఏ ప్రకటిస్తుందని, గతంలోను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు అలాగే ఇచ్చాయని ఈ ప్రభుత్వం కూడా డిఏలను ఎప్పటి డీఏ లను అప్పుడు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్థిక బకాయిలు చెల్లింపు పై రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరారు. ఎస్టియు రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వంక ప్రభాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 34 వేల కోట్లు పైగా బకాయిలు చెల్లించాల్సిన సందర్భంలో అరకొర బకాయిలు మాత్రం చెల్లిస్తూ చేతులు దులుపుకుంటుందని ఆక్షేపించారు. ఉపాధ్యాయ వాణి కన్వీనర్ నూర్ బాషా సుభాని మాట్లాడుతూ కోవిడ్ 980 మంది టీచర్లు మరణించారని, ఉపాధ్యా యు కుటుంబాలకు కారుణ్య నియామకాలు ఇంతవరకు చేయలేదని ఆ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులలో ఉన్నాయని, ప్రభుత్వం దృక్పథంతో ఆ కుటుంబాల్లోని మానసికంగా ఆర్థికంగా కృంగిపోయారని, ఆ కుటుంబాల్లోని వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.నూతన పెన్షన్ విధానం ఉద్యోగులకు ఆర్థిక నష్టం కలిగించే రీతిలో ఉన్నదని కావున 33 సంవత్సరాలు సర్వీసు దాటిన తరువాత పనిచేసే కాలానికి కూడా పెన్షన్ లెక్కించాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని, ఎన్నికల మేనిఫెస్టో హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలల నుండి ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు.

# ఇంటి నుంచే లింగ సమానత్వానికి నాంది: ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ స్పష్టం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (రాయల్ జర్నలిజం):
లింగ సమానత్వం అనేది కేవలం ప్రభుత్వ విధానాలతోనే సాధ్యమయ్యేది కాదని, అది ప్రతి ఒక్కరి ఇంటి నుంచే ప్రారంభం కావాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఆయన, మహిళలకు సమాన అవకాశాలు కల్పించడంలో కుటుంబాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. బాలురు--బాలికలకు చిన్ననాటి నుంచే సమాన విలువలు, సమాన గౌరవం అందిస్తేనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందన్నారు. భారత బహాయి సమాజ ప్రజా వ్యవహారాల కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో దేశంలోని పలువురు పార్లమెంట్ సభ్యులు పాల్గొని, మహిళల సాధికారత, సమాన హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ “లింగ సమానత్వం కోసం చట్టాలు అవసరం. కానీ ఆ చట్టాలకు ప్రాణం పోసేది కుటుంబమే. ఇంటి నుంచే సమాన దృక్పథం అలవడితేనే సమాజంలో శాశ్వత మార్పు వస్తుంది” అని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా దేశాభివృద్ధికి బలమైన పునాది పడుతుందని, సమాజంలోని ప్రతి కుటుంబం ఈ బాధ్యతను స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, సామాజిక కార్యకర్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# సెయింట్ మార్క్స్ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్‌వెల్ వేడుకలు



రాయల్ జర్నలిజం (చీరాల) ఫిబ్రవరి 13:
పట్టణంలోని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో చివరి సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ శుక్రవారం ఫేర్‌వెల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు అధ్యక్షతన కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్దఎత్తున హాజరై వేడుకను విజయవంతం చేశారు. సెయింట్ మార్క్స్ సెంటినరి లూథరన్ చర్చి సంఘ కాపరి రెవరెండ్ పిల్లి దేవదాసు ప్రార్థనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కళాశాలలో బొటానీ అధ్యాపకులుగా సేవలందించి రిటైర్డ్ అయిన గద్దం నారాయణరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ప్రముఖ వైద్యశాల ప్రాణహిత హాస్పిటల్ అధినేత డాక్టర్ గద్దం పృథ్వి, సుహాసిని గత సంవత్సరం సైన్స్ గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. విద్యార్థులు కళాశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నారు. కొంతమంది విద్యార్థులు భావోద్వేగానికి లోనై అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. జూనియర్ విద్యార్థులు సీనియర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా అందరూ కలిసి ఫోటోలు దిగుతూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా కార్యక్రమాన్ని ముగించారు. ఈ ఫేర్‌వెల్ వేడుక విద్యార్థుల జీవితంలో మరపురాని జ్ఞాపకంగా నిలిచిపోతుందని అధ్యాపకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది డాక్టర్ గారపాటి మంజుల, సుమ, చినపాపా, శివపార్వతి, డాక్టర్ జాస్మిన్ గోల్డ్, కృష్ణవేణి, రాధిక పాల్గొన్నారు. అధ్యాపకేతర సిబ్బంది వినీల, నీలిమ, వి.లక్ష్మయ్య, జార్జి విన్సెంట్ తదితరులు హాజరయ్యారు.



# పాకల బీచ్ ఫెస్టివల్ కు తరలిరావాలని జిల్లా ప్రజలకు పిలుపు



రాయల్ జర్నలిజం ( ఒంగోలు) ఫిబ్రవరి 13: ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకాల వద్ద ఈనెల 14 15 తేదీల్లో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఒంగోలులోని ఆయన కార్యక్రమంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలోని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ నేషనల్ హైవే నుండి 6 కిలోమీటర్ల దూరంలో వున్న పాకల బీచ్ వద్ద ఈనెల 14,15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్న బీచ్ ఫెస్టివల్ లో ప్రకాశం జిల్లా ప్రజలు కుటుంబ సభ్యులతో తరలివచ్చి సముద్ర తీరాన అహ్లాదకరమైన వాతావరణంలో రెండు రోజులపాటు సంతోషంగా గడపాలని పిలుపునిచ్చారు.తీర ప్రాంతల అభివృద్ధిలో భాగంగా ప్రజలకు వినోదం,ఉల్లాసం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.రెండు రోజులపాటు నిర్వహించబోయే బీచ్ ఫెస్టివల్ లో వాటర్ స్పోర్ట్స్,సంస్కృతిక కార్యక్రమాలు తో పాటు అనేక వినోద కార్యక్రమాలు ఉంటాయన్నారు.బీచ్ అందాలను తిలకించేందుకు హెలికాప్టర్ రైడ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలోని ప్రజలంతా ఈ వేడుకల్లో పాల్గొని బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం ఫ్రైడ్ మీడియా ఈవెంట్స్ ద్వారా చేపడుతున్నామనిఅన్నారు. మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నామని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా ఎస్పీ 500 మంది సిబ్బందితో రక్షణ కల్పించే విధంగా ఏర్పాట్లు చేశారని,జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో, జిల్లా ఇన్చార్జి మంత్రులు,జిల్లా మంత్రులు స్థానిక ప్రజాప్రతినిధులు నియోజకవర్గ ఇన్చార్జిలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, ప్రకాశం జిల్లా ప్రజలు కూడా పాల్గొని విజయవంతం చేయాలని దామచర్ల సత్య కోరారు.

# ప్రభుత్వ ప్రకటనపై 108 అంబులెన్స్ ఉద్యోగులు హర్షం




రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 13: ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్ ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈయంటి, పైలెట్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతం పెంపు ప్రకటనపై వేటపాలెం 108 ఉద్యోగులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామన్నపేటలోని వేటపాలెం పీహెచ్‌సీ వద్ద వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 108 ఉద్యోగి జీతంకు అదనంగా నెలకు రూ. 2000 పెంచడంతో పాటు, 5 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్‌డేషన్ చేయవలెనని నిర్ణయించడం ద్వారా తమకు మరింత ఆర్థిక వెసులుబాటును అందించారని, 108 అంబులెన్స్ ఈయంటి, పైలెట్లకు అందించిన ఆర్థిక పెంపుదలకు ఉద్యోగులు తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా "థాంక్యూ సీఎం సర్ " థాంక్యూ భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ " అనే పాంప్లెట్లను ప్రదర్శిస్తూ ధన్యవాదాలు తెలియచేశారు. తాము చేస్తున్న విధి నిర్వహణలో మరింత మెరుగైన సేవలు ఆపదలో ఉన్నవారికి అందించి ప్రభుత్వానికి, భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకువస్తామని 108 అంబులెన్స్ ఉద్యోగులు తెలియజేశారు. కార్యక్రమంలో ఈఎంటి జీ. చంద్ర గిరీష్ బాబు, సజ్జా రామకృష్ణ, పైలెట్ పటాన్ షరీఫ్, ఎస్కే మస్తాన్ పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ ఉద్యోగులకు జీతం పెంపుపై హర్షం




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 13: ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈ.యం.టి.,పైలెట్లుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇప్పటికే ఉన్న ఉద్యోగి యొక్క జీతంకు అదనంగా ఉద్యోగికి నెలకు 2000 రూపాయలను పెంచడం తో పాటు, 5 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్‌డేషన్ చేయవలెనని నిర్ణయించడం ద్వారా వారికి మరింత ఆర్థిక వెసులుబాటును అందించారు. శుక్రవారం 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు అయిన ఈ.యం.టి పైలెట్లు అందరూ తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల నుండి స్లాబ్ అప్‌డేట్ చేసిన జీతాలు చేతికి అందడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు అందరూ ఆంధ్రప్రదేశ్ 108 సర్వీస్ లో ఏకైక సంఘం అయిన ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ ( హెచ్-138 సి ఐ టి యు అనుబంధం) ఉద్యోగ సంఘం గా "థాంక్యూ సీఎం సర్ " థాంక్యూ భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ " అనే పాంప్లెట్ లను విధులు నిర్వహించే వాహనం ముందు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా మేము చేస్తున్న విధి నిర్వహణలో మరింత మెరుగైన సేవలు ఆపదలో ఉన్నవారికి అందించి ప్రభుత్వానికి, భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకువస్తామని ఇందుమూలంగా108 అంబులెన్స్ ఉద్యోగులు తెలియ చేశారు.

# మహా శివ రాత్రి ఉత్సవాలు ఘనంగా



రాయల్ జర్నలిజం ( ఒంగోలు) ఫిబ్రవరి 13 : ఒంగోలు, సంతపేట శ్రీ షిరిడి సాయిబాబా మందిర ప్రాంగణంలో వేద పురోహితులు మఠంపల్లి దక్షిణామూర్తి శాస్త్రి బ్రహ్మత్వంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 13వ తేదీ శుక్రవారం ఉదయం ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు 16వ తేదీ సోమవారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవంతో ముగుస్తాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను కనులారా తిలకించి మహాశివుని అనుగ్రహానికి పాత్రులు కావాలని వేదపురోహితులు మఠంపల్లి దక్షిణామూర్తి శాస్త్రి తెలియజేశారు. 13వ తేదీ శుక్రవారం ఉదయం మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశేషపూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రుద్ర యాగము, చండీయాగము, నారాయణ యాగము, అష్టలక్ష్మి యాగములను శాస్త్రోక్తంగా చేపట్టారు.అనంతరం విశేష హారతులను అందజేశారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని మహా శివుని అనుగ్రహానికి పాత్రులు అయ్యారు. మహాశివరాత్రి పర్వదినం రోజున మహా శివునికి విశేష అభిషేకాలు, లింగోద్భవ సమయంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకము, 16వ తేదీ సోమవారం పూర్ణాహుతి, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవము నిర్వహించడం జరుగుతుందని వేద పురోహితులు మఠం పల్లి దక్షిణామూర్తి శాస్త్రి పేర్కొన్నారు.భక్తులు వేలాదిగా హాజరై మహా శివుని అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు.

# సెయింటాన్స్ కాలేజీలో ముగిసిన ఐడియాథాన్ వర్క్‌షాప్




రాయల్ జర్నలిజం (వేటపాలెం ), ఫిబ్రవరి 13: స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి కాలేజీలో విజయవాడ ఇన్నోవర్సిటి సహకారంతో గత 3 రోజులుగా నిర్వహిస్తున్న ఐడియాథాన్ వర్క్‌షాప్ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యములో 3 రోజుల పాటు బిటెక్ 2వ సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు ఐడియాథాన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్, హెచ్లాబ్ రీసర్చ్ సెంటర్ సీఈఓ డాక్టర్ కె రాజశేఖర్ పాల్గొని ఐడియాథాన్ పై తన సందేశాన్ని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆయనను దుశ్శాలువాతో సత్కరించి మెమొంటో అందించారు. ఈ వర్క్ షాపులో ఇన్నోవర్సిటి నుండి ఆర్. గోపికృష్ణ, వాహబ్, ఎ, హేమంత్, ఎ. హర్షవర్ధన్ పాల్గొని విద్యార్థులు సమకాలీన సమస్యలకు, వినూత్నతముగా ఉండి సామాన్యప్రజలకు అందుబాటులో ఉండే పరిష్కారాలను కనుగొనటములో విద్యార్థులకు పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ డి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఈ పోటీలలో విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి వివిధ సమస్యలను, వాటి పరిష్కారాలకు సంబంధించి చార్టులను, పవర్ పాయింట్ ప్రోగ్రామ్లను ఉత్సాహముగా తయారు చేసినట్లు తెలిపారు. తెలిపారు. ఈ ఐడియాథాన్ కు ఆర్. హరీష్ కన్వీనర్ గా వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమములో వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టంగుటూరు బాపూజీ కాలనీ వద్ద మూసి నది పరివాహక ప్రాంతంలో వంతెన నిర్మాణం - జాతీయ రహదారి 16 కి అనుసంధానం

రాయల్ జర్నలిజం ( టంగుటూరు) ఫిబ్రవరి 13 : టంగుటూరులో మూసీ నది పక్కన వంతెన, జాతీయ రహదారి 16 కి అనుసంధానం చేసేలా సర్వీస్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి మంత్రి డా. స్వామి వినతి తక్షణమే స్పందించి వంతెన, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు కేంద్ర మంత్రి ఆదేశం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికీ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి డా. స్వామి ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం టంగుటూరు బాపూజీ కాలనీ వద్ద మూసి నదీ పరివాహక ప్రాంతంలో (పెడస్ట్రెయిన్ అండర్ పాస్ ) వంతెన నిర్మాణం మరియు జాతీయరహదారి 16 కి అనుసంధానం చేసేలా సర్వీసు రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా ఉ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి సంబందిత అధికారులను ఆదేశించారు. టంగుటూరు బాపూజీ కాలనీ వద్ద మూసి నదీ పరివాహక ప్రాంతంలో (పెడస్ట్రెయిన్ అండర్ పాస్ ) వంతెన నిర్మాణం మరియు జాతీయ రహదారి 16 కి అనుసంధానం చేసేలా సర్వీసు రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి 13.10.2025 కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికీ లేఖ రాశారు. దీనికి స్పందించిన నితిన్ గడ్కరీ వంతెన నిర్మాణం, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి స్థలం, ఏర్పాట్లు పరిశీలించాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. ఈ విషయాన్ని నితిన్ గడ్కరీ లేఖ ద్వారా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామికి తెలిపారు. తమ వినతిపై వెంటనే స్పందించి వంతెన, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్న నితిన్ గడ్కరికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# బాపట్లలో జిల్లా కోర్టు నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయించాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 13 : బాపట్లలో జిల్లా కోర్టు నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచించారు. ప్రభుత్వ సేవలపై ప్రజా సానుకూల స్పందన, మహాశివరాత్రి ఉత్సవాలు, పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, కోర్టు భవనాల స్థలాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఏపీ సచివాలయం నుంచి సిఎస్ శుక్రవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సేవలపై ప్రజలు సంతృప్తి స్థాయి పెరగాలని సిఎస్ కోరారు. ఆ దిశగా లోపాలను సవరించుకుం టూ అధికారులు పనిచేయాలన్నారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల సన్నద్ధతపై దృష్టి సారించాలన్నారు. పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్లలో జిల్లా కోర్టు ఏర్పాటుకు 2.8 ఎకరాల భూమిని గుర్తించి, కేటాయింపునకు సిద్ధంగా ఉంచామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సిఎస్ విజయ్ ఆనంద్ దృష్టికి తీసుకువెళ్లారు. బాపట్ల పట్టణంలోని భూమిని సిద్ధం చేశామని, ఈ విషయంపై జడ్జి తోనూ మాట్లాడామన్నారు. ప్రభుత్వ భూమికి ఎలాంటి సమస్య లేదని సిఎస్ కు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా నుంచి ఇన్చార్జి డిఆర్ఓ లవన్న, ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి జుబేర్, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్



రాయల్ జర్నలిజం (బాపట్ల),ఫిబ్రవరి 13 : జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండేలా వైద్య అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బాలల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా రూపొందించిన "బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష" వాహనాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్. జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండేలా వైద్య అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.బాలల ఆరోగ్యం రాష్ట్ర భవిష్యత్తుకు పునాదని తెలిపారు. గ్రామీణ మరియు దూర ప్రాంతాల్లోని చిన్నారులకు రక్తహీనత, పోషకాహార లోపం, కంటి, దంత సంబంధిత సమస్యలను గుర్తించడం, అవసరమైన మందులు, సలహాలు అందించడం సమయానుకూల వైద్య సేవలు అందించేందుకు ఈ ఆరోగ్య రక్ష వాహనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రత్యేక వైద్య సిబ్బంది, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు ఈ వాహనంతో కలిసి సేవలు అందిస్తారని, బాలల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కూడా పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ వైద్య అధికారులు ఉన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 13: బాల కార్మిక వ్యవస్థను జిల్లాలోని అధికారులు పూర్తిగా నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. బాల కార్మిక నిర్మూలన జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. బాల కార్మిక నిర్మూలన చట్టాలు పకడ్బందీగా అధికారులు అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాలో బాల కార్మికులు ఉండరాదన్నారు. బాల కార్మికుల వ్యవస్థ పూర్తిగా నిర్మూలించడమే అధికారుల లక్ష్యం కావాలన్నారు. రెస్క్యూ బృందాలు నిరంతరం తనిఖీలు చేయాలన్నారు. 14 సంవత్సరాలలోపు బాలలంతా కచ్చితంగా పాఠశాలల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా హక్కు చట్టం పక్కాగా అమలు చేయాలన్నారు. గడచిన రెండు నెలలలో రెస్క్యూ బృందాలు నిరంతరం తనిఖీలు చేయడం ద్వారా 15 మంది బాలలకు విముక్తి కల్పించామన్నారు. వారిచేత వెట్టి చాకిరి చేయించుకుంటున్న యజమానులకు జరిమానాలు విధించి, బాలల కుటుంబాలకు పరిహారం అందించామన్నారు. నమోదైన 15 కేసులలో బాలలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. పాఠశాల వయసు ఉన్న వారిని పాఠశాలల్లో చేర్పించాలన్నారు. లేదా ఒకేషనల్ పాఠశాలలో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. కళాశాలలో డ్రాప్ అవుట్స్ ఉంటే అలాంటి వారిని తిరిగి కళాశాలలో చేర్పించాలన్నారు. అర్హులైన వారందరికీ ఆయుష్మాన్ భారత్ కార్డులు జారీ చేయాలని ఆయన సూచించారు. బాలల హక్కులకు ఉల్లంఘన జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాలలు స్వేచ్ఛగా చదువుకునే అవకాశాలు కల్పించడమే చట్టాల ముఖ్య ఉద్దేశం అన్నారు. చట్ట ప్రకారం అధికారులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు విస్తృతం చేయాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు దక్కుతాయన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి డి ఆర్ ఓ లవన్న, కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, కమిటీలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న పాగాలంకరణకు వ్యాఖ్యాతగా పొన్నూరు శ్రీనివాసులు



రాయల్ జర్నలిజం (ఒంగోలు), ఫిబ్రవరి 13: శ్రీశైల పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి పరవదిన సందర్భంగా విశేషంగా జరిగే పాగాలంకరణ మహోత్సవానికి వ్యాఖ్యాతగా ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు వ్యవహరించనున్నారు. ఈ మేరకు తనకు ఆలయ అధికారులన్ నుంచి ఆహ్వానం అందిందని శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. శివరాత్రి సందర్భంగా ఏశైవ క్షేత్రంలో జరగని విధంగా పాగాలంకరణ మహోత్సవం శ్రీశైలం పుణ్యక్షేత్రంలో మాత్రమే జరుగుతుందని అన్నారు. 15వ తేది శివరాత్రి రోజు అర్ధరాత్రి 12 గంటల సమయంలో పాగాలంకరణ మహోత్సవం జరుగుతుందని అన్నారు. వరుసగా నాల్గవసారి తనకు పాగాలంకరణ మహోత్సవానికి వ్యాఖ్యాతగా అవకాశం కల్పించిన శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావుకి, పాలకమండలి ఛైర్మెన్ పోతుగుంట రమేష్ నాయుడుకి పొన్నూరు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# బంగాళాఖాతంలో రెండు అల్పపీడనాలు.. ఏపీలోని ఈ జిల్లాల్లో వర్షాలు



అమరావతి : బంగాళాఖాతంలో రెండు అల్పపీడనాలు ఏర్పడే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. ఈ నెలలోనే రెండు అల్పపీడనాలకు అవకాశం ఉంది అంటున్నారు. ఈ ప్రభావంతో దక్షణాది రాష్ట్రాల్లో వర్షాలు పడతాయంటున్నారు. ఏపీలోని పలు ప్రాంతాల్లో కూడా వానలు కురుస్తాయని అంచనాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఏపీలో చలి తీవ్రత కొనసాగుతోంది.. మరో రెండు రోజుల్లో తీవ్రత తగ్గుతుందని చెబుతున్నారు.ఈ నెలలో బంగాళాఖాతంలో రెండు అల్పపీడనాలు ఏర్పడే అవకాశం ఉందంటున్నారు. వాతావరణ పరిస్థితులు అల్పపీడనాలు ఏర్పడేందుకు అనుకూలంగా ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం హిందూ మహాసముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతం పరిసర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఈ ప్రభావంతో ఈ నెల 15నాటికి అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. బంగాళాఖాతంలో ఈ నెల 19 తర్వాత ఉపరితల ఆవర్తనం లేదా అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఈ ప్రభావంతో దక్షిణాది రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తమిళనాడుతో పాటుగా ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వానలకు ఛాన్స్ ఉందుంటున్నారు. శని, ఆదివారాల్లో చలి తీవ్రత పెరుగుతుందంటున్నారు.. ఆ తర్వాత చలి తీవ్రత తగ్గిపోతుం దంటున్నారు. మరోవైపు ఏపీలో కొన్ని రోజులుగా ఎండల తీవ్రత పెరిగింది. రాష్ట్రంలో 30 నుంచి 35 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చలి తీవ్రత తగ్గకముందే ఎండలు మండిపోతున్నాయి. ఇటీవల నెల్లూరు జిల్లా కావలిలో ఏకంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పశ్చిమగోదావరి, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-4 డిగ్రీలు పెరిగాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. గత రెండు, మూడు రోజులుగా దక్షిణ కోస్తాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు అధికంగా నమోదయ్యాయి. ఉత్తర కోస్తాలో అయితే గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువగా నమోదవుతున్నాయి. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 2-4 డిగ్రీలు తక్కువ నమోదవుతున్నాయి. అయితే రాత్రిళ్లు మాత్రం చలి తీవ్రత కొనసాగుతోంది. రాత్రి చలి, పగలు ఎండలతో జనాలు అల్లాడిపోతున్నారు.ఫిబ్రవరి నెలలోనే ఎండలు ఇంత తీవ్రంగా ఉంటే.. మార్చిలో పరిస్థితి ఎలా ఉంటుందోననే భయం మొదలైంది.. ఇక ఏప్రిల్, మే నెలల్లో ఎండలు మరింత పెరుగుతాయా అంటూ చర్చ జరుగుతోంది. మొత్తం మీద ఈ ఏడాది ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యే అవకాశాలు లేకపోలేదు.. జనాలు సమ్మర్ హీట్‌కు రెడీగా ఉండాలేమో..

# బదిలీపై విశాఖపట్నం వచ్చిన డీఎస్పీ.. విధుల్లో చేరిన గంటలోపే మళ్లీ శ్రీకాకుళానికి బదిలీ




అమరావతి :ఓ పోలీస్ అధికారి బదిలీ ఎపిసోడ్ హాట్ టాపిక్ అయ్యింది. బదిలీపై వచ్చి విధుల్లో చేరిన గంటలోపే మళ్లీ పాత పోస్టుకే బదిలీ చేయడం ఆసక్తికరంగా మారింది. శ్రీకాకుళం డీఎస్పీ వివేకానందను విశాఖపట్నం హార్బర్ ఏసీపీగా బదిలీ చేశారు. అయితే ఆయన విధుల్లో చేరిన గంటలోగానే మళ్లీ తిరిగి ఆయన్ను శ్రీకాకుళం డీఎస్పీ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఓ పోలీస్ అధికారి బదిలీపై వచ్చి విధుల్లో చేరిన గంటలోనే మళ్లీ అదే స్థానానికి బదిలీపై వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. శ్రీకాకుళం డీఎస్పీగా సీహెచ్ వివేకానంద పనిచేస్తున్నారు. అయితే ఆయన్ను శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం హార్బర్ జోన్ ఏసీపీగా బదిలీ చేశారు. ఈ నెల 11న ఆయన్ను శ్రీకాకుళం నుంచి విశాఖపట్నానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వివేకానంద కూడా గురువారం సింధియా దరి ఏసీపీ కార్యాలయానికి వచ్చి విశాఖపట్నం హార్బర్ జోన్ ఏసీపీగా విధుల్లో చేరారు.సీహెచ్ వివేకానంద ఏసీపీగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మధ్యాహ్నం జోన్ పరిధిలోని నలుగురు ఎస్‌హెచ్‌వోలు మర్యాదపూర్వకంగా కలిశారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని ఏసీపీ వారికి సూచించారు. అయితే బాధ్యతలు తీసుకున్న గంటలోనే ఆయనకు ఊహించని ట్విస్ట్ ఎదురైంది. వివేకానందను తిరిగి శ్రీకాకుళం డీఎస్పీగా బదిలీ చేశారు. విధుల్లో చేరిన వివేకానందను గంటలోనే తిరిగి శ్రీకాకుళం డీఎస్పీగా బదిలీ చేస్తూ మరో ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖపట్నం హార్బర్ జోన్ ఏసీపీగా నగర స్పెషల్ బ్రాంచిలో ఉన్న ఏసీపీ టి చిట్టిబాబును స్థానంలో నియమించారు. మొత్తానికి విధుల్లో చేరిన వివేకానందను గంటలోనే తిరిగి శ్రీకాకుళం డీఎస్పీగా బదిలీ చేయడం హాట్ టాపిక్ అయ్యింది. ఒక్కరోజులోనే ఏసీపీ బదిలీ కావడం ఏంటని అందరూ చర్చించుకున్నారు.విశాఖపట్నం గగనతలంలో ఆంక్షలు విధించారు. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్), మిలాన్-2026 నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 15 నుంచి 19 వరకు గగనతలంలో ఆంక్షలు విధించినట్లు భారత నౌకాదళం తెలిపింది. విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ నుంచి రాకపోకలు సాగించే కొన్ని విమానాల సమయాల్లో మార్పులు చేశారు. గగనతలంలో ఉదయం నుంచి రాత్రి వరకు నిర్ణీత సమయంలో ఆంక్షలు అమల్లో ఉంటాయి. అయితే ఈ ఆంక్షల సమయాల్లో నడిచే కొన్ని సర్వీసులను ముందుకు, మరికొన్నింటిని వెనక్కి మార్చారు.. ఈ ఫ్రభావం మొత్తం 16 సర్వీసులపై పడనుంది. ఉదయం సమయంలో విశాఖపట్నం వచ్చే కొన్ని విమాన సర్వీసులు సాధారణ సమయం కంటే ముందే వస్తాయి. సాయంత్రం విశాఖపట్నానికి రావాల్సిన కొన్ని సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నియి. అంతేకాదు చెన్నై-విశాఖ-చెన్నై (6ఈ581),(6ఈ881) సర్వీసులు రద్దు చేశారు. విమాన ప్రయాణికులు ఈ మార్పుల్ని గమనించాలని సూచిస్తున్నారు అధికారులు.

# విద్యార్థులకు గుడ్‌న్యూస్.. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫ్రీగా చదువుకోవచ్చు.. వెంటనే దరఖాస్తు చేసుకోండి



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు తీపికబురు చెప్పింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యా హక్కు చట్టం కింద ప్రైవేటు స్కూల్స్‌లో 25 శాతం కోటా సీట్ల ప్రవేశాలకు షెడ్యూల్ వచ్చేసింది. ఫిబ్రవరి 20 నుంచి ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వ వెబ్‌సైట్, గ్రామ, వార్డు సచివాలయాలు, ఎంఈవో ఆఫీసుల్లో దరఖాస్తులు సమర్పించవచ్చు. సందేహాలుంటే టోల్‌ఫ్రీ నంబరు 18004258599కు ఫోన్ చేయాలి.ఆంధ్రప్రదేశ్‌లో పేద విద్యార్థులకు తీపికబురు.. రూపాయి కూడా ఖర్చు లేకుండా కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్‌లో చదువుకోవచ్చు. ఏపీ ప్రభుత్వం 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించి విద్యాహక్కు చట్టం - 2009 కింద విద్యార్థుల ప్రవేశాల కోసం ప్రకటనను విడుదల చేసింది. విద్యాహక్కు చట్టం - 2009 ప్రకారం పేద విద్యార్థులకు ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు కేటాయిస్తారు. ఈ 25శాతం సీట్లలో కూడా.. ఎస్సీలు 10, ఎస్టీలు 4, బీసీ మైనారిటీ ఇతరులకు 6 శాతం సీట్లు కేటాయిస్తారు. అనాథలు, హెచ్ఐవీ బాధిత చిన్నారులు 5 సీట్లు కేటాయిస్తారు. అర్హులైన వారు ఈ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.ఈ ప్రవేశాలకు సంబంధించి.. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.20 లక్షలు ఉండాలి. అదే పట్టణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు రూ.1.44 లక్షల వార్షిక ఆదాయం మించకూడదు. జూన్ 2 2020 నుంచి మే 31 2021 మధ్య జన్మించిన వాళ్లు స్టేట్ సిలబస్ పాఠశాలల్లో చేరొచ్చు. 2 ఏప్రిల్ 2020 నుంచి 31 మార్చి 2021 మధ్య జన్మించిన వారు సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సిలబస్ పాఠశాల్లో చేరేందుకు అర్హులు. అంటే విద్యార్థులకు ఐదేళ్లు నిండాలి అన్నమాట. అర్హులైన విద్యార్థులు.. జనన (బర్త్), కుల (క్యాస్ట్), వార్షిక ఆదాయ (ఇన్‌కమ్) సర్టిఫికెట్లను సమర్పించాల్సి ఉంటుంది. మరిన్ని వివరాల కోసం 1800 4258 599 టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేశారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఈ నంబర్‌కు కాల్ చేస్తే వివరాలు చెబుతారు.విద్యార్థులు ఫ్ట్రిజూ://ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల్లో కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. అలాగే మీ-సేవ, ఎంఈవో కార్యాలయాల్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అడ్రస్‌కు సంబంధించి.. తెల్లరేషన్ కార్డు, కరెంట్ బిల్లు, గ్యాస్ కనెక్షన్, ఓటరు గుర్తింపు కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లను తీసుకుంటారు. ఈ నెల 20 నుంచి మార్చి 10 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. మార్చి 25న లాటరీ విధానంలో విద్యార్థుల్ని ఎంపిక చేస్తారు. ఏప్రిల్ 13 నుంచి 23 వరకూ విద్యార్థి తల్లిదండ్రులకు స్కూల్స్‌లో ప్రవేశాలకు సంబంధించిన సమాచారం పంపుతారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఒకవేళ లాటరీలో సీటు వచ్చిన తర్వాత ఎవరైనా విద్యార్థిని చేర్చుకోకపోయినా, ఇబ్బంది పెట్టినా అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. ఈ ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్‌లో సీటు పొందిన విద్యార్థుల తరపున ప్రభుత్వం ఫీజ్ చెల్లిస్తుంది. '25న మొదటి విడత సీట్ల కేటాయిస్తారు. మార్చి 6 నుంచి ఏప్రిల్ 7 వరకు ప్రవేశాల ధ్రువీకరణ. ఏప్రిల్ 12న రెండో విడత సీట్ల కేటాయింపు. ఏప్రిల్ 13 నుంచి 23 వరకు పాఠశాలల ద్వారా విద్యార్థుల ప్రవేశాల ధ్రువీకరణ' ఉంటుంది అంటున్నారు.

# కందుల జాహ్నవి ఇంట మరో విషాదం.. తండ్రి శ్రీకాంత్ మృతి, పరిహారం గురించి తెలియక ముందే..

అమరావతి :అమెరికాలో పోలీస్ అధికారి నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయిన జాహ్నవి కందుల కుటుంబంలో మరో విషాదం జరిగింది. జాహ్నవి తండ్రి శ్రీకాంత్ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయారు. కూతురికి సియోటల్ ప్రభుత్వం పరిహారం చెల్లిస్తున్న విషయం తెలియక ముందే ఆయన చనిపోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రీకాంత్ విధులకు హాజరయ్యేందుకు వెళ్తుండగా గుండెపోటుతో కన్నుమూశారు. శ్రీకాంత్ మరణంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో ఉంది.అమెరికాలో పోలీస్ అధికారి నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయిన తెలుగమ్మాయి జాహ్నవి కందుల కుటుంబాన్ని మరో విషాదం వెంటాడింది. జాహ్నవి తండ్రి కందుల శ్రీకాంత్ గుండెపోటుతో కన్నుమూశారు.. ఆయన అంత్యక్రియల్ని కర్నూలు జిల్లా ఆదోనిలో నిర్వహించారు. జాహ్నవి కుటుంబానికి సియాటెల్ ప్రభుత్వం 29 మిలియ్ డాలర్లు (దాదాపు రూ.262.75 కోట్లు) పరిహారం చెల్లిస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. ఆ ప్రకటనకు రెండు రోజుల ముందే శ్రీకాంత్ కన్నుమూశారు.జాహ్నవి మరణం తర్వాత తండ్రి శ్రీకాంత్ న్యాయపరంగా పోరాటం చేస్తున్నారు. అప్పటి నుంచి ఆయన తీవ్ర మనోవేదనలో ఉన్నారు.. అందుకే విధులకు వెళ్లకుండా లాంగ్ లీవ్ తీసుకున్నారు. ఇటీవల ఆయనకు అనంతపురం జిల్లా గుంతకల్లులో పోస్టింగ్ ఇచ్చారు. ఈ క్రమంలో ఆయన విధుల్లో చేరేందుకు గుంతకల్లు వెళ్లారు.. అక్కడ రైల్వే స్టేషన్ నుంచి ఆటోలో వెళు తున్నారు. ఆ సమయంలో గుండెపోటు రావడంతో ప్రాణాలు కోల్పోయారు. జాహ్నవి మరణం తర్వాత తండ్రి శ్రీకాంత్ మనోవేదనతో ఉన్నారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. చివరికి జాహ్నవి మరణంపై న్యాయ పోరాటం తర్వాత పరిహారం ఇచ్చారనే విషయం తెలియకుండానే ప్రాణాలు కోల్పోవడం విషాదకరం అన్నారు జాహ్నవి మామయ్య శ్రీధర్. అయితే జాహ్నవికి సోదరి కూడా ఉందని తెలిపారు. జాహ్నవి కుటుంబ సభ్యులకు అమెరికా అధికారుల నుంచి సమాచారం వచ్చిందట.. మార్చిలో అమెరికాకు రావాలని ఫోన్ చేసి చెప్పారట.కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన శ్రీకాంత్ హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు.. ఆయన భార్య పేరు విజయలక్ష్మి. ఈ దంపతులకు జాహ్నవి, మేఘన కుమార్తెలు కాగా.. జాహ్నవి పెద్ద కుమార్తె. ఆమె ఉన్నత చదువుల కోసం 2021లో అమెరికాలోని సియాటెల్ వెళ్లారు.. అక్కడ నార్త్‌ఈస్ట్రన్ యూనివర్సిటీలో ఎంఎస్ చదువుతున్నారు. జాహ్నవి 2023 జనవరి 23న రాత్రి రోడ్డు దాటుతున్న సమయంలో.. పోలీస్ పెట్రోలింగ్ వాహనం ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో



జాహ్నవి అక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఆ సమయంలో పెట్రోలింగ్ వాహనాన్ని పోలీసు అధికారి కెవిన్ దేవ్ నడుపుతున్నారు. అతడు ఓవర్ స్పీడ్‌తో వాహనాన్ని నడిపాడు.. 40 కిమీ వేగంగా వెళ్లాల్సిన చోట 119 కిమీ వేగంగా వెళ్లి జాహ్నవిని ఢీకొట్టాడు. పాపం ఆమె 100 అడుగుల దూరం ఎగిరిపడ్డారు.ఈ ప్రమాదం తర్వాత ఆ పోలీస్ అధికారి జాహ్నవి గురించి దారుణంగా మాట్లాడాడు.. ఆమె మరణానికి విలువ లేదన్నట్లుగా వ్యాఖ్యలు చేశాడు. బాడీ కెమెరాలో వీడియోలో అతడి మాటలు రికార్డ్ అయ్యాయి. ఆ తర్వాత కెవిన్ తీరుపై విమర్శలు రావడంతో విధుల నుంచి తొలగించారు. అప్పటి నుంచి జాహ్నవి తండ్రి న్యాయ పోరాటం కొనసాగుతోంది.. అలాగే తెలుగు సంఘాలు కూడా ఆ కుటుంబానికి అండగా నిలిచాయి. తాజాగా జాహ్నవి కుటుంబానికి 29 మిలియన్ డాలర్లు (రూ.262.75 కోట్లు) పరిహారం చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు సిటీ అటార్నీ ఎరికా ఇవాన్స్ కీలక ప్రకటన విడుదల చేశారు. జాహ్నవి మరణం బాధాకరమని ఎరికా ఇవాన్స్ అన్నారు. ఆమె కుటుంబానికి ఈ పరిహారంతో కొంతైనా రిలీఫ్ ఉంటుందని ఆశిస్తున్నాను అన్నారు. అయితే ఈ పరిహారం ప్రకటించే ముందే జాహ్నవి తండ్రి చనిపోవడం తీవ్ర విషాదాన్ని నింపింది.

# ఏపీలో తహసీల్దారుపై ప్రభుత్వం వేటు.. 2020లో చేసిన తప్పుకు ఇప్పుడు చర్యలు




అమరావతి : ఏపీ ప్రభుత్వం తసహీల్దారుపై చర్యలు తీసుకుంది. ఏకంగా సీసీఎల్ఏ స్పెషల్ సీఎస్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 2020లో భూముల వ్యవహారంలో ఆయనపై విచారణ జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా భూముల్ని మ్యుటేషన్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేశారని తేలింది. ఈ క్రమంలో ఆయన్ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారుల అనుమతి లేనిదే హెడ్‌క్వార్టర్స్ వదిలి వెళ్లకూడాదని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా చిన్నమండెం తహసీల్దార్‌పై వేటు పడింది.. భూముల మ్యుటషన్‌కు సంబంధించి నిబంధనల్ని ఉల్లంఘించారని తేలడంతో చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు తహసీల్దార్ నరసింహులును సస్పెండ్ చేస్తున్నట్లు స్పెషల్ సీఎస్ (సీసీఎల్ఏ) జి జయలక్ష్మి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నరసింహులు 2020లో సంబేపల్లె తహసీల్దారుగా పనిచేశారు. ఆ సమయంలో వైఎస్సార్‌సీపీ నేతల కుటుంబ సభ్యుల పేరుతో గయాళి భూములను మ్యుటేషన్ చేశారనే ఆరోపణలు వచ్చాయి. దేవపట్లలో 30 ఎకరాల భూములను ఎలాంటి ఆధారం లేకుండానే అసైన్‌మెంట్, డీకేటీ, రైతువారీ పట్టాగా మ్యుటేషన్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేశారు. ఈ 30 ఎకరాల భూములు సర్వే నంబరు 1253, 1254, 1256, 1257లో ఉన్నాయి.స్థానికుల ఈ భూముల అంశంపై ఫిర్యాదు చేయడంతో.. అన్నమయ్య జిల్లా కలెక్టర్ తహసీల్దార్ పాత్రపై సమగ్రంగా విచారణ జరిపారు. ఈ మేరకు సీసీఎల్ఏకి నివేదికను కూడా అందజేశారు. తహసీల్దారు నరసింహులు నిబంధనలు, రెవెన్యూ చట్టాన్ని అతిక్రమించి మ్యుటేషన్లు చేశారని తేలింది. దీంతో తాజాగా ఆయన్ను సస్పెండ్ చేశారు.. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్ వదిలి ఎక్కడికీ వెళ్లకూడదని ఉత్తర్వుల్లో తెలిపారు. తహసీల్దారును సస్పెండ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఆయన ప్రస్తుతం చిన్నమండెం తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్నారు. 2020లో జరిగిన భూములకు సంబంధించిన వ్యవహారాల్లో ఆయన్ను ఇప్పుడు సస్పెండ్ చేశారు.మరోవైపు కడప జిల్లా సిద్దవటం మండలం పెద్దపల్లెలో భూ కబ్జాలు, వివాదాలు పెరిగాయనే విమర్శలు వస్తున్నాయి. కొంతమంది ఖాళీ స్థలాలు కనిపస్తే చాలు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జాలు, ఆక్రమణలు చేస్తున్నారు. సిద్దవటం మండలం ఉప్పరపల్లెలో సోమశిల నిర్వాసితులు పునరావాసం ఏర్పాటు చేసుకున్నారు. అయతే అక్కడ చాలా ఏళ్లుగా స్థలాలు ఖాళీగా ఉండటంతో.. కొందరు దౌర్జన్యంగా ప్రవేశించినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే నిర్వాసితులు వారిని అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయి. అయితే ఈ అంశంపై తహసీల్దారు స్పందించారు. అధికారుల్ని పంపించి పరిశీలించి.. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఆ టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వీరాభిమాని..

## అసెంబ్లీలో ఇద్దరి మధ్య ఆసక్తికర చర్చ



అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాలకు హిందూపురం ఎమ్మెల్య నందమూరి బాలకృష్ణ హాజరయ్యారు. లాబీల్లో ఎమ్మెల్యేలతో సరదాగా మాట్లాడారు. హంద్రీనీవా నీళ్ల గురించి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో చర్చ జరిగింది. నీటిని మడకశిరకు తీసుకెళ్తున్నారని.. ఎంఎస్ రాజు డాకు మహారాజ్ అని బాలయ్య వాఖ్యానించారు. తన నియోజకవర్గానికి నీటీ అవసరం ఉందని.. పెద్ద మనసు చేసుకోవాలని బాలయ్యతో అన్నారు ఎంఎస్ రాజు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ లాబీల్లో సందడి చేశారు.. టీడీపీ ఎమ్మెల్యేలతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజులతో బాలయ్య సరదాగా మాట్లాడారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజును బాలయ్య డాకు మహారాజ్ అని పిలిచారు.. ఇలా పిలవడానికి ఓ కారణాన్ని చెప్పుకొచ్చారు.ఎంఎస్ రాజు హంద్రీనీవా నీటిని హిందూపురాన్ని కాదని మడకశిర నియోజకవర్గానికి తీసుకుపోతున్నారని బాలయ్య వ్యాఖ్యానించారు. అందుకే ఎంఎస్ రాజును 'డాకు మహారాజ్' అయ్యారంటూ చెప్పుకొచ్చారు. బాలయ్య వ్యాఖ్యలపై స్పందించిన ఎంఎస్ రాజు.. వెనుకబడిన ప్రాంతమైన మడకశిర నియోజకవర్గానికి నీటి అవసరం ఎక్కువగా ఉందన్నారు. అందుకే పెద్ద మనసు చేసుకోవాలని బాలయ్యను కోరారు. 'హిందూపురం ప్రజలతో పాటు మడకశిర ప్రజలూ బాగుండాలి' అని బాలయ్య వ్యాఖ్యానించారు. అదే సమయంలో హిందూపురం నియోజకవర్గానికి కూడా నీటి అవసరం ఉంది అన్నారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు నందమూరి బాలకృష్ణ అభిమాని.. అందుకే ఇద్దరి మధ్య సరదా సంభాషణ జరిగింది.ప్రతిపక్షం అసెంబ్లీకి రాలేదా అంటూ బాలయ్య ఎమ్మెల్యేలతో అన్నారు. గవర్నర్ ప్రసంగానికి వచ్చి.. ఎమ్మెల్యేలు 11 నిమిషాల్లో వెళ్లిపోయారని ఎమ్మెల్యేలు చెప్పారట. అలాగే నందమూరి బాలకృష్ణ తన తర్వాత సినిమా ఏంటని ఎమ్మెల్యేలు ఆరా తీశారు. తనకు మలినేని గోపీచంద్‌తో మంచి కథతో సినిమా తీయబోతున్నట్లు తెలిపారు. త్వరలోనే ఆ ప్రాజెక్టు షూటింగ్ ప్రారంభమవుతుందని చెప్పారు. టీడీపీ ఎమ్మెల్యేలు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మధ్య చర్చ జరిగింది. మొత్తానికి ఈ సరదా సంభాషణ ఏపీ అసెంబ్లీ లాబీలో ఆసక్తికరంగా మారింది.హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు బాలకృష్ణ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో భేటీ అయ్యారు. అసెంబ్లీలోని పవన్ ఛాంబర్‌లో ఇద్దరు సమావేశమయ్యారు. ప్రధానంగా హిందూపురం నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. హిందూపురానికి రూ.24 కోట్లు విడుదల చేయాలని కోరారు.. పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు. అలాగే పవన్ కళ్యాణ్‌తో ఆయన సోదరుడు, ఎమ్మెల్సీ నాగబాబు భేటీ అయ్యారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కూడా పవన్‌ను కలిశారు. నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

# రూ.1000 కోట్లతో రాకెట్ పరిశోధన కేంద్రం..



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో అంతరిక్ష రంగంలో పరుగులు పెట్టించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఈ క్రమంలో పలు ప్రాజెక్ట్‌లను ఏర్పాటుచేయడానికి అనేక సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటోంది. ఈ క్రమంలో మరో సంస్థ ఏపీలోని నెల్లూరు జిల్లాలో రూ.1200 కోట్లతో రాకెట్ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది. ఇప్పటికే శ్రీహరికోటలో ఇస్రోకు చెందిన సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ ఉంది. ఇస్రో కీలక ప్రయోగాలన్నీ ఇక్కడ నుంచే నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.నెల్లూరు జిల్లాలో రూ.1000 కోట్లతో రాకెట్ పరిశోధనా కేంద్రం (స్పేస్) ఏర్పాటుకు ప్రీమియం ఎక్స్‌ప్లోజివ్స్ సంస్థ ముందుకొచ్చింది. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఆ సంస్థ కీలక ఒప్పందం చేసుకుంది. దత్తలూరు మండలంలో ఈ పరిశోధన కేంద్రం ఏర్పాటు కానుంది. దీని ద్వారా రాకెట్, అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన అభివృద్ధి జరగనుంది. గతంలో ఈ ప్రాజెక్ట్ కోసం రాచవారిపల్లి, బ్రహ్మేశ్వరం రెవెన్యూ పరిధిలోని భూములను నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పరిశీలించారు. గతేడాది ప్రీమియమ్ ఎక్స్‌ప్లోజివ్స్, ఏపీ ప్రభుత్వం మధ్య డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో రూ.500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదిరింది.ఈ రాకెట్ పరిశోధన కేంద్రం ఏర్పాటుతో ఆ ప్రాంతంలో వాణిజ్య కార్యకలాపాలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. అలాగే, స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభించేందుకు ఆస్కారం ఉంది. ఇప్పటికే తిరుపతి జిల్లా శ్రీహరికోటలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన రాకెట్ ప్రయోగ కేంద్రం ఉంది. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి దాదాపు ఇస్రో చేపట్టిన అన్ని ప్రయోగాలు జరుగుతున్నాయి. ఇక, దేశంలో అంతరిక్ష రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే పలు ప్రైవేట్ సంస్థలు అంతరిక్ష వాణిజ్యంలోకి అడుగుపెట్టి, ఇస్రోతో కలిసి రాకెట్ ప్రయోగాల్లో పాల్గొంటున్నాయి.ఇక, కాకినాడ సమీపంలోని హోప్ ఐలాండ్‌లో స్పేస్‌పోర్ట్ ఏర్పాటు చేయనున్నారు. 'స్పేస్ సిటీ' ప్రాజెక్ట్‌లో భాగంగా పోర్ట్ ఏర్పాటుచేయనున్నట్టు ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దీని ద్వారా ప్రయివేట్ లాంచ్ మిషన్లకు మద్దతు లభిస్తుందని తెలిపారు. 'స్పేస్ సిటీ' ఇనిషియేటివ్‌ను ప్రారంభించిన ఏపీ ప్రభుత్వం.. అంతరిక్ష రంగంలో ఏపీని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని భావిస్తోంది.

# శ్రీశైలం వెళ్లే భక్తులకు రెండు శుభవార్తలు.. నాలుగు రోజులు పూర్తిగా ఉచితం, శివరాత్రి స్పెషల్




శ్రీశైలం :మల్లన్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గత రెండు, మూడు రోజులుగా శ్రీశైలంలో భక్తుల రద్దీ పెరిగింది. మరో రెండు రోజుల్లో శివరాత్రి ఉండటంతో భక్తుల రద్దీ మరింత పెరగనుంది. ఈ క్రమంలో నాలుగు రోజుల పాటూ శ్రీశైలం వచ్చే వాహనాలకు టోల్ ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చారు. టోల్‌గేట్ల దగ్గర ఎలాంటి డబ్బులు కట్టాల్సిన అవసరం లేదు.శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.. భక్తులతో రద్దీ కనిపిస్తోంది. ఉత్సవాల్లో ఐదో రోజు రావణ వాహనంపై శ్రీభ్రమరాంబ, మల్లికార్జునస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవమూర్తులకు ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. అయితే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నేటి (13) నుంచి 16 వరకు శ్రీశైలం వచ్చే వాహనాలకు టోల్ మినహాయింపు ఇచ్చారు.. ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. ఆలయం, అటవీశాఖ టోల్‌గేట్ల దగ్గర రుసుం మినహాయింపు ఇచ్చినట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రకటించారు. అంతేకాదు నాలుగు రోజుల పాటూ భక్తులకు ఉచితంగా లడ్డూలను కూడా అందిస్తారుశ్రీశైలం వచ్చే భక్తులకు రాత్రివేళల్లో కూడా రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలంలోని దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి ఏర్పాట్లును పరిశీలించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భారీ ఏర్ప?ట్లు చేశామన్నారు. భక్తులు అధికారులు, పోలీసులకు సహరించాలని కలెక్టర్ రాజకుమారి కోరారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన రోజు నుంచి గురువారం వరకు 2,59,050 మంది భక్తులు దర్శనాలు చేసుకున్నారు. మహాశివరాత్రి రోజు భక్తులు భారీగా తరలివస్తారు.. ఈ క్రమంలో ఆ రోజు దాదాపు 1.50 లక్షల మంది భక్తులు విశ్రాంతి తీసుకునేలా అదనంగా చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు.శ్రీశైలం వచ్చే భక్తుల కోసం నంద్యాల-శ్రీశైలం మార్గంలో ప్రతి ఐదు నిమిషాలకు ఒక ఆర్టీసీ బస్సు అందుబాటులో ఉంటుంది. ఏపీఎస్‌ఆర్టీసీ 1,800, తెలంగాణ నుంచి 1,000, ఇతర ప్రాంతాల నుంచి కలిపి 3 వేల బస్సులు అందుబాటులో ఉన్నాయి. అంతకముందు రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిలు స్వామివార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వానికి మహాశివుడి ఆశీస్సులు ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు.మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్లే భక్తుల రద్దీ పెరిగింది. ఈ క్రమంలో దోర్నాల-శ్రీశైలం ఘాట్ రోడ్డులో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు మార్కాపురం జిల్లా ఇంఛార్జ్ ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. 'మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం దేవస్థానానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. దోర్నాల నుంచి శ్రీశైలం వరకు ఉన్న ఘాట్ రోడ్డులో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాము. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు, హైవే పెట్రోలింగ్ వాహనాలు, టోయింగ్ వెహికల్స్ సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ కొనసాగుతుంది. ఘాట్ రోడ్డులో అనుభవం ఉన్న డ్రైవర్ల వాహనం నడపాలి. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించరాదు. డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయబడింది.రద్దీ సమయాల్లో అదనపు పోలీస్ సిబ్బందిని మోహరించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తారు. భారీ వాహనాల రాకపోకలను నియంత్రించి, వాటికి నిర్దిష్ట సమయాలు కేటాయించబడతాయి. ప్రమాదాలను నివారించేందుకు హెచ్చరిక బోర్డులు, సూచికలు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు విధుల్లో ఉంటాయి' అని తెలిపారు.'ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలి. ఘాట్ రోడ్డులో అతి వేగం, ఓవర్‌టేకింగ్ పూర్తిగా నివారించాలి. అనవసరంగా రోడ్డు పక్కన వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదు. నైపుణ్యం కలిగిన డ్రైవర్లతోనే ప్రయాణం చేయాలి. వాహనాల బ్రేకులు, టైర్లు, ఇంజిన్ పరిస్థితి ముందుగా తనిఖీ చేసుకోవాలి. పోలీసు అధికారులు, సిబ్బంది సూచనలను గౌరవించి సహకరించాలి. ప్రయాణికులు, భక్తులకు ట్రాఫిక్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ వ్యవస్థను ఏర్పాటు చేశాము. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని మహాశివరాత్రి వేడుకలను శాంతియుతంగా, సజావుగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేశాము' అని ఎస్పీ తెలిపారు.

# ఏపీలో కొత్తగా మరో రైల్వే లైన్.. ఈ రూట్‌లో రూ.2,505 కోట్లతో, బెంగళూరు 5 గంటల్లో వెళ్లొచ్చు



అమరావతి :ఏపీలో కొత్త రైల్వే లైన్‌కు సంబంధించి కేంద్రానికి రిక్వెస్ట్ వెళ్లింది. కడప నుంచి బెంగళూరుకు కొత్త రైలు మార్గంపై రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ రైల్వే లైన్ రాయలసీమ అభివృద్ధికి కీలకమైనదని పురందేశ్వరి వివరించారు. ఈ రైల్వే లైన్‌పై సమీక్ష చేసి పనుల్ని వేగవంతం చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టుపై పలు కీలక అంశాలను ప్రస్తావించారు.ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వే ప్రాజెక్టులపై ఎంపీల నుంచి కేంద్రానికి ప్రతిపాదనలు వెళుతున్నాయి. తాజాగా మరో కొత్త రైల్వే ప్రాజెక్టుపై రైల్వేమంత్రికి రిక్వెస్ట్ అందజేశారు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి. రాయలసీమకు కీలకమైన కడప-బెంగళూరు రైల్వే లైన్ ప్రాజెక్టు అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఈ రైలు మార్గం రాయలసీమ ప్రాంత అభివృద్ధికి అత్యంత కీలకమైనదని పురందేశ్వరి అన్నారు. ఈ రైల్వే ప్రాజెక్టుకు సంబంధించి పునఃసమీక్షించి, పనులను వేగవంతం చెయ్యాలని రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. ఏపీ రవాణాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ కూడా పురందేశ్వరి వెంట ఉన్నారు. వాస్తవానికి ఈ ప్రాజెక్టు 2008లో మంజూరు చేశారని.. మొత్తం 266 నుంచి 268 కి.మీ చేపట్టాల్సి ఉండగా.. కేవలం కడప-పెండ్లిమర్రి మధ్య 21 కిలోమీటర్లు మాత్రమే పనులు పూర్తి చేశారన్నారు. ఈ రైల్వే లైన్ ద్వారా కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్కుకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు.'రాయలసీమ అభివృద్ధికి అత్యంత కీలకమైన కడప--బెంగళూరు రైల్వే లైన్ ప్రాజెక్టును పరిశీలించి, త్వరితగతిన అమలు చేయాలని గౌరవ రైల్వే మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ గారిని కోరడం జరిగింది. 2008లో ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టు ఇప్పటివరకు పరిమిత పురోగతితోనే కొనసాగుతోంది. Aspirational జిల్లాలైన కడప, అన్నమయ్య ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఈ రైల్వే లైన్ ఎంతో కీలకం. కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్‌కు ఊతం, బెంగళూరుతో నేరుగా రైల్వే అనుసంధానం, పరిశ్రమలు, మీవీజుం వృద్ధి, విద్యార్థులు, రోగులు, ఉద్యోగార్థులకు సౌలభ్యం, పర్యాటకాభివృద్ధి ఉ ఉపాధి అవకాశాలు. ఈ ప్రాజెక్టుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వంతో వ్యయ భాగస్వామ్య విధానాన్ని మళ్ళీ పరిశీలించి, సమన్వయం చేసి, తగిన సమయంలో పూర్తి చేయాలని కోరడం జరిగింది' అని పురందేశ్వరి పోస్ట్ చేశారు.ఈ కడప-బెంగళూరు మార్గాన్ని పులివెందుల మీదుగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ముద్దనూరు-పులివెందుల- ముదిగుబ్బ- శ్రీసత్యసాయి మధ్య రూ.2,505 కోట్లతో 110 కి.మీ మేర లైన్‌కు సంబంధించి అడుగులు పడుతున్నట్లు రెండు నెలల క్రితం చర్చ జరిగింది. ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే బెంగళూరు త్వరగా వెళ్లొచ్చంటున్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు పండగే.. ప్రభుత్వం కీలక నిర్ణయం, ఉత్తర్వులు జారీ

అమరావతి :ఏపీలో అగ్రిగోల్డ్ వ్యవహారం తెలిసిందే. అయితే అగ్రిగోల్డ్ సంస్థకు సంబంధించి లే అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం ఊరట కల్పించింది. ప్లాట్లు కొనుగోలుచేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నవారికి ఊరట దక్కింది. ఏపీ ప్రభుత్వం జప్తు నుంచి మినహాయించే ఉత్తర్వుల పునరుద్ధరణ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.అగ్రిగోల్డ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నవారికి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. కొంతమంది అగ్రిగోల్డ్ లే అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేశారు. అయితే ఆ ప్లాట్లను అగ్రిగోల్డ్‌పై క్రిమినల్ కేసులు నమోదు కాకముందు కొనుక్కున్నారు.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేసుకున్నారు. అయితే గతంలో వారి స్థలాల్ని జప్తు నుంచి మినహాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తాజాగా ప్రభుత్వం యథాతథంగా పునరుద్ధరించింది. ఆ ప్లాట్ల యజమానులకు ప్రభుత్వం న్యాయం చేసింది. ఈ నిర్ణయంపై ప్లాట్లు కొనుగోలు చేసినవారు హర్షం వ్యక్తం చేశారు.. ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.2015 ఫిబ్రవరి 20న అప్పటి టీడీపీ ప్రభుత్వం అగ్రిగోల్డ్‌కు చెందిన 16,857.81 ఎకరాల భూమి, 82,207.08 చదరపు గజాల స్థలాలను జప్తు (జీవో 23) చేసిన సంగతి తెలిసిందే. అయితే జప్తు చేసిన భూముల్లో కొన్నిచోట్ల అగ్రిగోల్డ్‌కు సంబంధించి లే అవుట్లు కూడా ఉన్నాయి. అయితే కొంతమంది ఈ లే అవుట్లలో వీటిలో ప్లాట్లు కొనుగోలు చేసేందుకు పూర్తిగా డబ్బులు చెల్లించి స్థలాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అయితే అప్పటికి అగ్రిగోల్డ్‌పై కేసులు నమోదు కాలేదు.. ఆ తర్వాత నమోదయ్యాయి. అయితే ఈ విషయాన్ని బాధితులు అప్పటి టీడీపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.అయితే ఈ ప్లాట్లను ప్రభుత్వం జప్తు నుంచి మినహాయిస్తున్నట్లు స్పష్టంగా ఉత్తర్వుల్లో క్లారిటీ ఇచ్చింది. కానీ గత ప్రభుత్వ హయాంలో ఆ ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఇచ్చిన మినహాయింపును తొలగించారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 2021 ఫిబ్రవరి 9న జీవో 19లో సవరణ ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బాధితులైన ప్లాట్ల యజమానులు ఇటీవల సీఐడీ అధికారులు, ప్రభుత్వ పెద్దల్ని కలిశారు. తమ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లటంతో వారు సానుకూలంగా స్పందించారు. తాజాగా మరోసారి ఈ ప్లాట్లను జప్తు నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ ప్లాట్లకు సంబంధించి జప్తు నుంచి మినహాయించే ఉత్తర్వుల పునరుద్ధరణ చేశారు. ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో అగ్రిగోల్డ్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఊరట దక్కనుంది.

# అంగరంగ వైభవంగా శ్రీశైల మల్లన్న తలపాగా గ్రామోత్సవం





రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 13:
మహాశివరాత్రి పండుగ సందర్భంగా మండలంలోని దేశాయిపేట గ్రామంలో శ్రీశైల మల్లన్న తలపాగా వస్త్రం గ్రామోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా తలపాగా వస్త్రం మగ్గంపై నేసిన బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు బూసం శ్రీనివాసరావు ఇంటి వద్ద నుండి గ్రామంలోని శివాలయంకు మేళ తాళాలతో బాణాసంచా కాల్పులతో ఊరేగింపుగా సాంప్రదాయ పద్ధతిలో చేర్చడం జరిగింది. శివాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం తలపాగా వస్త్రమును గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా పలువురు దేవాంగ ప్రముఖులు మాట్లాడుతూ తలపాగా వస్త్రమును శ్రీశైల మల్లికార్జున భ్రమరాంబిక కళ్యాణ మహోత్సవమునకు ముందుగా ఆలయ శిఖరం, నవనందులను కలుపుతూ లింగోద్భావ సమయంలో దేవాంగపురి పంచాయతీ హస్తినాపురం గ్రామస్తులు పృథ్వి వెంకట సుబ్బారావు వివస్త్రులై చిమ్మ చీకటిలో అలంకరణ చేయడం జరుగును. తదుపరి కళ్యాణ మహోత్సవము వేలాదిమంది భక్తుల సమక్షంలో అత్యంత వైభవముగా శివరాత్రి పర్వదినం రోజు రాత్రి జరుగును. ముందుగా సంవత్సర కాలంలో ప్రతిరోజు ఉదయాన్నే స్నానమాచరించి శివ నామాలు ధరించి అత్యంత నియమనిష్టలతో రోజుకు ఒక మూర చొప్పున సంవత్సర కాలం పాటు వస్త్రాన్ని తయారు చేసిన పిదప పండుగకు రెండు రోజులు ముందుగా ఈ తలపాగా వస్త్రమును శ్రీశైల దేవస్థానం వారికి అందజేయడం జరుగుతుంది. దేశాయిపేటలో నేసిన వస్త్రం శ్రీశైలంలో పూజలు జరిపి అనంతరం పృథివి సుబ్బారావుకు అందజేసిన పిదమ తలపాగా ఆలయ శిఖరానికి అలంకరిస్తారని తెలిపారు. ఊరేగింపులో చీరాల ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దారిపొదవునా భక్తులు హారతులు సమర్పించి తలపాగా దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊటుకూరి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు పసుమర్తి మల్లికార్జునరావు, చేనేత విభాగం అధ్యక్షులు పిచ్చుక శ్యామ్,కార్యదర్శి బల్లా వెంకటేశ్వరరావు, కార్యదర్శి పృథివి రవి, రాష్ట్ర నాయకులు చింతపట్ల గంగా సత్యనారాయణ, కుమ్మరిపాలెం ఈశ్వరన్, దేవల మనుబ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒలుకుల మోహనరావు, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుర్మా రాహుల్జి, కార్యదర్శి యారాసు అరుణ్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ బూసం శ్రీనివాసరావు, కోశాధికారి చింతా రాము, గౌరవ సలహాదారులు నాసిక వీరభద్రయ్య, పన్నెం మోహన్రావు, ఉపాధ్యక్షులు గుత్తి వీర ప్రసాదరావు, నాసిక జగన్ చల్లా విజయ్, యూత్ ప్రెసిడెంట్ పిచ్చుక భార్గవ రామ్, యూత్ సెక్రటరీ దోగుపర్తి రాజేష్, కోఆర్డినేటర్ గుంటూరు బ్రహ్మం, లీగల్ అడ్వైజర్ బొడ్డు రుద్రకుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాసిక శైలజ, కార్యవర్గ సభ్యులు బట్ట శివ, లేళ్ళ సాంబశివరావు, పేరిశెట్ల శ్రీహరి, మాచర్ల సాంబశివరావు, గుత్తి ధనుంజయ్, మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఎర్ర శివనాగ మల్లేశ్వరి, దేవన విజయ, ఉపాధ్యక్షులు బుద్ధి దుర్గా, గ్రామ సేవాధిపతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం




రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 13:చీరాల ఎన్ఆర్ అండ్ పీం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్, ఈవినింగ్ వాకర్స్ స్మార్ట్ క్లబ్ సంయుక్త ఆద్వర్యంలో శుక్రవారం హైస్కూలు గ్రౌండ్‌లో జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడుగురు పురపాలక సంఘ మహిళా పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించి నూతన వస్త్రములను బహుకరించారు. ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ మాట్లాడుతూ సరోజినీ నాయుడు కవయిత్రి, భారత స్వాతంత్ర్య సమరయోధురాలు, రాజకీయ నాయకురాలు, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అనేక సార్లు జైల్ కి వెళ్లి వచ్చి, అనేక ఇంగ్లీష్ కవితలు రచించి భారత కోకిల అని మహాత్మ గాంధీచే పిలిపించుకొని, 1925లో భారత జాతీయ కాంగ్రెస్ మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలిగా వ్యవహరించి, 1947లో స్వతంత్ర భారతదేశంలో ఉత్తర ప్రదేశ్ మహిళా గవర్నర్ గా వుండి, మహిళల ఓటు హక్కు కోసం, విద్య కోసం, వితంతువుల పునర్వివాహం కొరకు పోరాడిన మహోన్నత వ్యక్తి 147వ జయంతి జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, సుధాకరరావు, సుభాషిణి, భానుకుమారి, లాల్, పూర్ణా, నారాయణ, మధు, మురళీకృష్ణ, రవి, రాముడు, తుకారాం, రమణారావు, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యాంజలి 2.0 శిక్షణా కార్యక్రమం




రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 13:
మండల స్థాయి ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్లకు విద్యాంజలి 2.0 శిక్షణా కార్యక్రమం వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ, కోర్స్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతులు, బోధనా సౌకర్యాలు మెరుగుపరచుకోవడానికి విద్యాంజలి పోర్టల్ ఉపయోగపడే విధానం, వాలంటీర్సును ఎలా రిజిస్టర్ చేసుకోవాలి, పాఠశాలలను బలోపేతం చేయడానికి వారి సేవలను ఏ విధంగా ఉపయోగించుకోవాలి, అనే విషయాలపై శిక్షణ ఇచిన్నట్లు తెలిపారు. శిక్షణా కార్యక్రమానికి గుమ్మా శ్రీనివాసరావు, ఎం. రవికుమార్ రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు. కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని, మండలంలోని 46 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 13:
వ్యాసరచన పోటీలు విద్యార్థులలో విషయం పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడతాయని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు చెప్పారు. రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో యువజన వారోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు విద్యార్థులకు సోషల్ మీడియా పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలకు పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిరోజు డ్రాయింగ్, రెండవ రోజు బాలికలకు స్లో సైక్లింగ్, మూడోరోజు బాలురకు స్లో సైక్లింగ్, నాలుగవ రోజు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో గెలుపొందిన అభ్యర్థులకు 17వ తేదీ రోటరీ కళ్యాణ మండపం నందు రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులు మున్ముందు జిల్లా, రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, బాపట్ల జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు కావాలని కోరారు. అనంతరం కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్ మాట్లాడుతూ మన రోజువారి జీవనసరిలో సోషల్ మీడియా భాగంగా మారింది వ్యాపారాలు విద్యా ఉద్యమాలు రాజకీయాలపై అది గణనీయ ప్రభావాన్ని చూపుతుంది. సామాజిక మాధ్యమాలు మాధ్యమాల రంగాల్లో కొత్త అవకాశాలను ఆవిష్కరించాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ బాపట్ల కోశాధికారి కొత్త సుబ్బారావు, యువజన వారోత్సవాల చైర్మన్ ఎస్ రమేష్ బాబు, సీనియర్ సభ్యులు ఇ. హరిబాబు, బూర్లే రామసుబ్బారావు, జేవి కృష్ణారావు, కె ఉపేంద్ర గుప్త, జిట్టా శ్రీనివాసరా,వు కొల్లా శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి(ఖాసిం), పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ సమస్యల పరిష్కారానికి కృషి



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 13:
నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా కృషి చేస్తున్నట్లు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తనయుడు, యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని మండలంలోని కొత్తపేట నదలి చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించగా గౌరీ అమర్నాథ్ పాల్గొని ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. మొత్తం 43 పైగా అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణాల కోసం, ఇంటి స్థలాల కోసం 26, 13 పింఛన్లు, 4 పలు సమస్యలపై అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, టీడీపీ చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి నాగేంద్రమణి, టీ. నాగేశ్వరరావు, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారానికి కృషి.... తోట సీతారామలక్ష్మి




భీమవరం
భీమవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి పోలీట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి నియోజకవర్గ ప్రజల నుండి టిడిపి నాయకుల సమ క్షంలో అర్జీలను స్వీకరించారు. ఈసంద ర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లా డుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయం లో ప్రజల నుండి ప్రతి శుక్రవారం ఫిర్యాదులు అర్జీలు స్వీకరించే వారిని ఫిర్యాదులు, వినతులు అధిక సంఖ్యలో వస్తున్నందు వల్ల ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాలు జారీ చేశార న్నారు. మాదృష్టికి తీసుకువచ్చిన వితంతు పెన్షన్లు, వయోవృద్ధుల పెన్షన్లు,గత వైసిపి ప్రభుత్వంలో వివిధ కారణలవళ్ళ నిలిపివేసిన పెన్షన్ల అర్జీలు పరిష్కారానికి కృషి చేస్తామ న్నారు. జిల్లా టిడిపి అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా కోల్పో యిన వైసీపీ జగన్ తిరుపతి మహా ప్రసాదలడ్డులో కల్తీ నెయ్యి, నకిలీ మద్యం కేసుల దృష్టిని మలిచేందుకే రాష్ట్రంలో కులాల మధ్య చిచ్చు రేపు తున్నారని విమర్శించారు. ఈసమావే శంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు ఏపీ కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు వివిధ కార్పొరేషన్స్ డైరెక్టర్లు పామర్తి వెంకటరామయ్య ఉప్పులూరి చంద్రశేఖర్ ఎండి షబీనా జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ బీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము చల్లబోయిన గోవింద్ భీమవరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కొయ్యలగడ్డ గణపతి కోళ్ల సీతారాం, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు వీరవాసరం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వీరవల్లి శ్రీనివాస్ భీమవరం పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొలగాని రమేష్ ఉపాధ్యక్షుడు చెరుకు తిరుపతిరావు టిడిపి నాయకులు నేదునూరి గంగాధర్ తిలక్ ఎండి ఫిరోజ్ ఎస్కే రబ్బాని సయ్యద్ నసీమా బేగం గంధం రాధ వలవల ఆదిలక్ష్మి ఎలమంచిలి శ్రీనివాస్ విన్నకోట వినాయక్ చింతా కనకయ్య కౌరు పృథ్విశంకర్ కోళ్ల చిన్న సీతారాం మైగాపుల గంగారం తమ్మినీడి నాగేశ్వరరావు గండి భూషణం టిడిపి నాయకులు టిడిపి గ్రామ వార్డ్ కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునకు కౌంటింగ్ మిషన్ అందజేసియున్నారు



జగయ్యపేట్ట నియోజకవర్గం ఫిబ్రవరి 13 వత్సవాయి మండల పరిధిలోని మక్కపేట ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వారు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునకు కౌంటింగ్ మిషన్ అందజేసియున్నారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేయుట జరిగినది.డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణధికారి నూతక్కి సాంబశివరావు తెలియజేసియున్నారుఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ భరద్వాజ్. ఏఈ రాజు .నవీను. తదిత రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రధానమంత్రి ఆవాస యోజన మంజూరుకు డబ్బులు డిమాండ్ చేసే వారిపై క్రిమినల్ చర్యలు

ఏలూరు, ఫిబ్రవరి, 13 : జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిరుపేదల ఇళ్ల మంజూరుకు డబ్బులు డిమాండ్ చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా గృహనిర్మాణ శాఖాధికారి జి. సత్యనారాయణ హెచ్చరించారు. ఏలూరు జిల్లా పరిధిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) మరియు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) పథకాల కింద గృహ నిర్మాణా మంజూరుకు సంబంధించిన సర్వే నిర్వహించబడిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) కింద 54,234 మంది లబ్ధిదారులు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద 2,750 మంది లబ్ధిదారులు గృహ నిర్మాణానికి నమోదు చేసుకున్నారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద నమోదు చేసుకున్న 2,750 మంది లబ్ధిదారులలో ఇప్పటివరకు 1,191 మందికి గృహాలు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా మిగిలిన అర్హులైన లబ్ధిదారులు, అర్బన్ పరిధిలో స్వంత స్థలం కలిగి గృహ మంజూరుకు అర్హత ఉన్నవారు, హౌసింగ్ కార్యాలయంలో నమోదు చేసుకోవలసిందిగా ఆయన కోరారు. గృహ మంజూరు కొరకు దరఖాస్తు చేసుకొన్న లబ్ధిదారులను పారదర్శకంగా మరియు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకము నిబంధనలు అనుగుణంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇల్లు మంజూరు చేయుట జరుగుతుందన్నారు. నమోదు చేసుకున్న లబ్ధిదారులు గృహాల మంజూరు కోసం ఎవరికీ ఎటువంటి డబ్బులు చెల్లించనవసరం లేదన్నారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే 7093930105 నెంబర్ కు ఫిర్యాదు చేస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని సత్యనారాయణ తెలియజేసారు.

# NTR Statue in Ameerpet? What CM Revanth Said?



Telangana chief minister Revanth Reddy had earlier promised to established the statue of senior NTR in Ameerpet back when he was camping for the Jubilee Hills election. When asked to provide an update on the same here is what he had to say.Chief Minister Revanth Reddy strongly emphasized that legendary actor and former Andhra Pradesh Chief Minister N.T. Rama Rao should be regarded as a national treasure, not the property of any single party or family.Highlighting the Congress party's role in honoring his legacy, Revanth noted that it was Congress that ensured the installation of NTR's statue in Parliament, reinforcing his stature as a leader respected across political lines.Revanth Reddy further clarified that he is still very much cemented on the earlier announcement of setting up the NTR statue in Ameerpet and said the work would be initiated soon.The Chief Minister's comments are being seen as an attempt to underline NTR's national significance while also positioning Congress as a party that recognizes leaders.Apart from speaking about NTR, Revanth Reddy shared updates on infrastructure development, announcing that foundation stones for airports in Adilabad and Warangal will be laid on June 2.On the political front, he addressed speculation surrounding former Chief Minister K. Chandrashekar Rao, stating that any action, including a possible arrest, would strictly follow the law and the Constitution.Referring to the phone tapping controversy, he said the issue has only reached its "first chapter" and assured that his government is not engaged in surveillance, calling such acts mental harassment.

# AI Ready To Kill And Blackmail People

The revolution of AI has gone beyond measure and things are starting to look concerning now. This has now reached a point where AI has even started to blackmail and resort to antisocial behaviour at the highest level. This now becoming a topic of discussion all over.Anthropic's recent safety research has revealed that some of the most advanced large language models, including its own Claude Opus 4, exhibit troubling behaviours when placed in highly contrived test scenarios.In these simulations, AI systems were given autonomy in fictional corporate environments and faced with threats like being replaced or shut down. In a significant portion of these tests, Claude and other models resorted to blackmail, threatening to expose personal information to avoid termination.Instances of models engaging in deception or sabotage under pressure were observed across multiple AI providers, suggesting a broader challenge in alignment research.Anthropic has acknowledged the risk of "agentic misalignment," where AI systems choose harmful actions when their objectives conflict with external constraints. He said AI is ready and threatening to kill individuals in order to avoid being shut down.The company also warned that powerful AI could potentially be misused for heinous crimes, including the development of chemical weapons and other dangerous applications, highlighting elevated risks associated with advanced autonomous systems.These developments come amid organisational changes at Anthropic. A leading AI safety researcher recently exited the company, citing concerns about aligning powerful AI with human values while navigating technical and ethical challenges.

# Beware: Trump Revoking Another Visa Category!



United States president, Donald Trump has made it a mission to cut down on issuing new visas and also revoking the existing visas. He has done something pretty significant in this regard now, and let us have a look into the same.The Trump administration is significantly stepping up its efforts to strip U.S. citizenship from naturalized Americans who were born abroad, expanding what has already been a sharp crackdown on immigration.Under new internal guidance, U.S. Citizenship and Immigration Services (USCIS) field offices have been told to identify between 100 and 200 denaturalization cases per month for referral to the Department of Justice in the 2026 fiscal year. This marks a dramatic escalation compared with recent years, when denaturalization actions were rare and only a few cases were pursued annually.Denaturalization is the legal process by which citizenship can be revoked, typically only in cases where someone is found to have obtained citizenship through fraud, concealment of facts, or intentional misrepresentation.However, critics warn that setting numerical goals could turn what used to be an exceptional enforcement tool into a broader policy that creates fear among millions of naturalized Americans. Officials argue the expansion is meant to restore integrity to the immigration system and focus on serious cases of fraud.Supporters of the plan view it as a way to crack down on illegal immigration and uphold the rule of law, while civil liberties advocates say it risks undermining trust in the naturalization process and harming long-settled citizens.

# Is AI Worse Than Covid? What Experts Are Saying?



The prominence of artificial intelligence is going up, almost every single day in the modern world. Now experts are committing that the effects of AI are even worse than Covid when it comes to influence on employment and technological advancements.Tech leaders are increasingly warning that artificial intelligence could reshape the world more profoundly than the COVID-19 pandemic did.Business innovators like Matt Shumer, co-founder and CEO of Otherside AI have gone viral with essays claiming that AI will disrupt job markets, industries, and everyday life on a scale that outpaces the effects of the pandemic.He argues that AI automation could replace many entry-level white-collar roles, forcing large segments of the workforce to rethink their careers and learn new skills.The article also highlights comments from industry figures suggesting that traditional work structures and office dynamics have already changed significantly due to remote work, and AI may accelerate that change.Because AI systems can perform tasks once thought uniquely human, such as writing, coding, and creative work, leaders are urging people and governments to prepare for rapid transformation. While some view AI as a powerful tool that can boost productivity and open opportunities, others warn of economic disruption if adoption isn't matched with thoughtful policy, education, and safety measures.Overall, the message from tech leaders is clear: AI's influence could be historic and far-reaching, potentially larger than the societal shifts triggered by COVID-19.

# Meet The New PM Of Bangladesh: A Dark Prince!



It is already known that the political situation in Bangladesh has been going up and down due to the prevailing situation and uncertainty. The government is not stable enough and administration is going up and down due to the political turmoil.Bangladesh has undergone a dramatic political shift in its 2026 general election, marking the country's first major vote since the July 2024 uprising that toppled long-time leader Sheikh Hasina and led to a caretaker government.The Tarique Rahman, often referred to as the "Dark Prince," is set to become the new Prime Minister of Bangladesh after his party, the Bangladesh Nationalist Party (BNP), achieved a landslide victory with a clear majority in the National Parliament.Rahman's rise is remarkable: he spent nearly 17 years in self-imposed exile in London and only returned to Bangladesh last December after the death of his mother, former Prime Minister Khaleda Zia. His leadership was key to BNP's success, capitalizing on widespread demand for change following years of political tension and protests.The election also included a constitutional referendum introducing reforms such as term limits and stronger judicial independence. International powers, including the United States, have congratulated Rahman on what many view as a historic moment for Bangladeshi democracy.Rahman's tenure will mark the first time in decades that a male leader holds the prime minister's post, and his government faces the challenge of addressing economic issues, social divides, and maintaining diplomatic balance regionally.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM










# నమీబియాపై గెలిచినా టీమిండియాకు తప్పని టెన్షన్.. కారణమిదే!



ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 93 పరుగుల భారీ తేడాతో నమీబియాను ఓడించింది. రన్స్ పరంగా టీ20 ప్రపంచ కప్ చరిత్రలో భారత్‌కు ఇది అతిపెద్ద విజయం. గతంలో 2012లో ఇంగ్లండ్ జట్టుపై సాధించిన 90 పరుగుల రికార్డును సూర్య సేన తిరగరాసింది. అయితే ఈ భారీ విజయం వెనుక కొన్ని ఆందోళనకరమైన అంశాలు దాగి ఉన్నాయి. ఇది రాబోయే పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందు జట్టును హెచ్చరిస్తున్నాయి.ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్లు విధ్వంసకర ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ కేవలం 24 బంతుల్లో 61 పరుగులు చేసి పవర్‌ప్లేలో నమీబియా బౌలర్లను చీల్చిచెండాడాడు. ఫలితంగా భారత్ కేవలం 6.5 ఓవర్లలోనే 100 పరుగుల మైలురాయిని అందుకుంది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఒక జట్టు సాధించిన అత్యంత వేగవంతమైన సెంచరీ ఇదే కావడం విశేషం. ఆ తర్వాత హార్దిక్ పాండ్యా (52 పరుగులు) తనదైన శైలిలో ఫినిషింగ్ టచ్ ఇచ్చి స్కోరును 200 దాటించాడు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ కేవలం 5 పరుగుల వ్యవధిలో 5 వికెట్లు కోల్పోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది.భారీ స్కోరు సాధించినప్పటికీ.. టీమిండియా మిడిలార్డర్ ప్రదర్శన ప్రశ్నార్థకంగా మారింది. అమెరికాపై జరిగిన గత మ్యాచ్‌లో లాగే ఇక్కడ కూడా లోయర్ మిడిలార్డర్ తడబడింది. సంజూ శాంసన్ ఆరంభం బాగున్నా దానిని భారీ ఇన్నింగ్స్‌గా మార్చలేకపోయాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కేవలం 12 పరుగులకే వెనుదిరగగా.. రింకూ సింగ్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ నిరాశపరిచాడు. అన్నిటికంటే భయంకరమైన విషయం ఏమిటంటే.. ఇన్నింగ్స్ చివరలో భారత్ కేవలం 5 పరుగుల వ్యవధిలో 5 వికెట్లు కోల్పోవడం. ఇది జట్టు బ్యాటింగ్ లైనప్, ఒత్తిడిలో ఆడే తీరుపై అనుమానాలను రేకెత్తిస్తోంది.నమీబియా కెప్టెన్ గెర్హార్డ్ ఇరాస్మస్ వేసిన బౌలింగ్ స్పెల్ భారత బ్యాటర్ల బలహీనతలను బయటపెట్టింది. 4 వికెట్లు తీసి భారత జోరుకు అడ్డుకట్ట వేసిన ఇరాస్మస్ బౌలింగ్ తీరు.. ఆదివారం పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో పాక్ 'మిస్టరీ' స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ నుంచి ఎదురయ్యే సవాళ్లను గుర్తు చేస్తోంది. సైడ్-ఆర్మ్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో భారత్ ఇంకా మెరుగుపడాల్సి ఉందని ఈ మ్యాచ్ స్పష్టం చేసింది.బ్యాటింగ్‌లో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ.. బౌలింగ్ విభాగంలో భారత్ ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది. వరుణ్ చక్రవర్తి (2 ఓవర్లలో 3/7) తన మ్యాజిక్ స్పిన్‌తో నమీబియాను కోలుకోకుండా చేయగా.. అక్షర్ పటేల్ తన కంట్రోల్ బౌలింగ్‌తో రెండు వికెట్లు తీసి ఒత్తిడి పెంచాడు. హార్దిక్ పాండ్యా ఆల్ రౌండ్ ప్రదర్శనతో 2 వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలవడం పాకిస్థాన్ జట్టుకు గట్టి హెచ్చరికే అని చెప్పాలి.ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో జరిగే పోరు సూపర్-8 దిశగా భారత్‌కు అత్యంత కీలకం. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే భారత్ తన మిడిలార్డర్ స్థిరత్వంపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా చివరలో వికెట్లు పారేసుకోకుండా జాగ్రత్త పడాలి. నమీబియాపై విజయంతో వచ్చిన ఉత్సాహాన్ని కొనసాగిస్తూనే, బ్యాటింగ్‌లో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటేనే చిరకాల ప్రత్యర్థిపై పైచేయి సాధించే అవకాశం ఉంటుంది.

# హార్దిక్‌ను తోసేసి.. పుష్షప్స్ కొట్టిన నమీబియా కెప్టెన్!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్, నమీబియా మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. టీమిండియా బ్యాటింగ్ సందర్భంగా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను నమీబియా కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ తోసేసాడు. అనంతరం పుషప్స్ తీసి నవ్వులు పూయించాడు. ఎరాస్మస్ చర్యతో హార్దిక్ కూడా నవ్వు ఆపుకోలేకపోయాడు. ఈ సరదా ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ కాగా.. నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు.గెర్హార్డ్ ఎరాస్మస్ వేసిన 12 ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఆఖరి బంతిని శివమ్ దూబే నాన్‌స్ట్రైకర్ వైపు ఆడగా.. ఎరాస్మస్ డైవ్ చేశాడు. అయితే అతను హార్దిక్ పాండ్యా కాళ్లలో పడటంతో ఇద్దరు కిందపడిపోయాడు. తనపై హార్దిక్ పడిపోగా.. ఎరాస్మస్ పుషప్స్ తీసాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి.హార్దిక్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో టీమిండియా 93 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 209 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్(24 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 61), హార్దిక్ పాండ్యా(27 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. నమీబియా కెప్టెన్ ఎరాస్మస్(4/20) నాలుగు వికెట్లు తీయగా.. బెన్ షికోంగో, జేజే స్మిత్, బెర్నార్డ్ స్కాల్జ్ తలో వికెట్ తీసారుఅనంతరం నమీబియా 18.2 ఓవర్లలో 116 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు స్టీన్ కాంప్(29), జాన్ ఫ్రిలింక్(22) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తీ(3/7) మూడు వికెట్లు తీయగా.. హార్దిక్ పాండ్యా(2/21), అక్షర్ పటేల్(2/20) రెండేసి వికెట్లు పడగొట్టారు. భారత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తీ ధాటికి ఐర్లాండ్ బ్యాటర్లు తేలిపోయారు.

# 'ఫంకీ' మూవీ రివ్యూ

**నటీనటులు: విశ్వక్సేన్ - కాయదు లోహర్ - నరేష్ - సంపత్ - ఈశ్వరి రావు - జయకృష్ణ తదితరులు**
**సంగీతం: భీమ్స్ సిసిరోలియో**
**ఛాయాగ్రహణం: సురేష్ సారంగం**
**నిర్మాత: సూర్యదేవర నాగవంశీ - సాయి సౌజన్య**
**రచన - దర్శకత్వం: అనుదీప్ కేవీ**




**గత ఏడాది లైలా మూవీతో పెద్ద షాక్ తిన్నాడు యువ కథానాయకుడు విశ్వక్సేన్. అతను జాతిరత్నాలు దర్శకుడు అనుదీప్ కేవీ డైరెక్షన్లో నటించిన చిత్రం.. ఫంకీ. ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:** కోమల్ (విశ్వక్సేన్) ఒక వర్ధమాన దర్శకుడు. అతను ఒక సీనియర్ నిర్మాతను ఒప్పించి ఫంకీ అనే సినిమా మొదలు పెడతాడు. కానీ చెప్పిన బడ్జెట్ ను దాటిపోవడంతో సినిమా మధ్యలో ఆగిపోతుంది. నిర్మాత కూతురు చిత్ర (కాయదు)ను ఒప్పించి మళ్లీ సినిమాను పట్టలెక్కిస్తాడు కోమల్. ఈ క్రమంలో కోమల్.. చిత్ర ఒకరినొకరు ఇష్టపడతారు. అయితే కోమల్ కు ఎమోషన్లు లేవని అతడితో జీవితాన్ని పంచుకోవడానికి సందేహిస్తుంది చిత్ర. ఇంకోవైపు సినిమాకు అనుకోని అడ్డంకులు తలెత్తుతాయి. మరి ఆ సినిమా పూర్తయిందా లేదా.. కోమల్- చిత్ర కలిశారా లేదా అన్నది మిగతా కథ.

**కథనం - విశ్లేషణ:** 'అరవింద సమేత'లో "వినే టైం, చెప్పే మనిషిని బట్టి విషయం విలువ మారిపోతుంది" అని ఒక డైలాగ్ ఉంటుంది. సినిమాల్లో కామెడీ పండడం కూడా అంతే. సందర్భం.. ఆర్టిస్టులు.. టైమింగ్ ను బట్టి ఉంటుంది. అనుదీప్ కేవీకి మంచి పేరు తెచ్చిపెట్టిన 'జాతిరత్నాలు' సినిమాలో దాదాపు ప్రతి సన్నివేశం నవ్విస్తుంది. అందులో సిల్లీగా అనిపించే సీన్లు- డైలాగులు కూడా కూడా పేలాయి. కానీ 'ప్రిన్స్' సినిమాలో అదే స్టయిల్లో నవ్వించడానికి ప్రయత్నిస్తే.. చాలా చోట్ల ప్రేక్షకులకు చిరాకొచ్చింది. అక్కడ అనుదీప్ శైలి కామెడీలో తమిళ ఆర్టిస్టులు ఇమడలేకపోయారు. ఐతే అనుదీప్ ఇప్పుడు మళ్లీ తెలుగు సినిమా తీశాడు. కానీ కామెడీ స్టైల్ మాత్రం మార్చలేదు. 'జాతిరత్నాలు' ఫార్మాటే ఫాలో అయిపోయాడు. కానీ 'ప్రిన్స్'లో సమస్యే ఇక్కడా కనిపిస్తుంది. విశ్వక్సేన్ మంచి ఆర్టిస్టే అయినా.. అనుదీప్ స్టయిల్ కామెడీ అతడికి సూట్ కాలేదు. సరైన కామెడీ సిచువేషన్లూ కుదరలేదు. అక్కడక్కడా కొన్ని వన్ లైనర్స్ పేలినా.. ఓవరాల్ గా నవ్వుల డోస్ సరిపోలేదు. కామెడీ వర్కవుట్ కాకపోవడంతో చాలా సీన్లు సిల్లీగా అనిపించి.. 'ఫంకీ' సాదాసీదా సినిమాగా తయారైంది.

కామెడీ పండడానికి ముందు సిచువేషన్ అన్నది చాలా ముఖ్యమైన విషయం. ఒక టోన్ సిద్ధం చేసి.. దానికి అనుగుణంగా ప్రేక్షకులను ఒక మూడ్ లోకి తీసుకెళ్తే.. 'క్రింజ్' అనిపించే కామెడీని కూడా ఎంజాయ్ చేస్తారు. కానీ ఆ టోన్.. మూడ్ సెట్ కానపుడు.. తెరపైన చూపించేదంతా వెకిలిగా.. వెటకారంగా అనిపించి డిస్కనెక్ట్ అయిపోతాం. 'ఫంకీ'లో అదే జరిగింది. 'జాతిరత్నాలు'లో మాదిరే ఇందులోనూ తన మార్కు జోకులతోనే సినిమాను లాగించే ప్రయత్నం చేశాడు అనుదీప్. కానీ అక్కడ నవ్వులు పంచిన జోకులే.. ఇక్కడ వర్కవుట్ కాలేదంటే సందర్భం కుదరకపోవడం.. టోన్ సెట్ కాకపోవడమే కారణం. "నువ్వు టెన్త్ క్లాసులో ఫస్ట్ క్లాసా" అని హీరోయిన్ అడిగితే.. "లేదు ఫస్ట్ క్లాసే" అంటాడు హీరో. 'జాతిరత్నాలు' సినిమాలో ఇదే డైలాగ్ ఉంటే.. ఆ సినిమా ఫ్లోకి.. నవీన్ టైమింగుకి ప్రేక్షకులు పగలబడి నవ్వేవాళ్లేమో. కానీ 'ఫంకీ'లో మాత్రం ఇదే జోక్ సిల్లీగా అనిపించిందంటే.. సందర్భమే కాదు విశ్వక్ టైమింగ్ కూడా కుదరలేదని అర్థం. తన సినిమాలను మించి బయట ఇంటర్వ్యూల్లో టిపికల్ టైమింగుతో నవ్విస్తుంటాడు అనుదీప్. తన సినిమాల్లో హీరో పాత్ర కూడా దాదాపుగా తనదే. కానీ అనుదీప్ శైలి.. టైమింగ్ నవీన్ లాగా అందరికీ సూట్ కాదన్నది స్పష్టం. 'ప్రిన్స్'లో శివకార్తికేయన్.. 'ఫంకీ'లో విశ్వక్ విషయంలో అదే జరిగింది.

'ఫంకీ' సినిమాలో కథ అని.. ఎమోషన్లు అని.. ఏదో ఊహించుకుని.. ఎక్కువ అంచనాలు పెట్టుకుని రావొద్దని ప్రేక్షకులను ప్రిపేర్ చ్యసే ప్రయత్నం చేశాడు నిర్మాత నాగవంశీ. ఐతే అనుదీప్ సినిమాలకు ఎవ్వరూ అలాంటి ఆలోచనలతో రారు. కొందరికి సిల్లీగా అనిపించినా సరే.. తన నాన్ సింక్ జోకులను ఇష్టపడేవారు చాలామందే ఉన్నారు. ఐతే అలాంటి వాళ్లను కూడా నిరాశపరిచాడు అనుదీప్. 'ప్రిన్స్' ఏదో మిస్ ఫైర్ అయిందనుకున్నారు కానీ.. 'ఫంకీ'లో కూడా తన రైటింగ్ మరీ వీక్ అనిపిస్తుంది. 'జాతిరత్నాలు' దగ్గరే అతను ఆగిపోయాడా.. అంతకుమించి ఇంకేం రాయలేడా తీయలేడా అనిపించేలా 'ఫంకీ' సాగుతుంది. ప్రతి పాత్రా ఇంకో పాత్రతో నాన్ సింక్ లో మాట్లాడ్డం.. ఒకరిని మించి ఒకరు డంబ్ అనిపించేలా ప్రవర్తించడం.. ఒకరి మీద ఒకరు పంచులు వేయడం.. అలాగే తమ మీద తామూ పంచులు వేసుకోవడం.. సినిమా అంతా ఇలాగే ఉంటుంది. మొదట్లో కొన్ని పంచులు బాగున్నా.. తర్వాత కూడా అదే స్టయిల్లో పంచులు పడుతుంటే.. మొనాటనస్ ఫీలింగ్ కలుగుతుంది. కామెడీ వర్కవుట్ అయితే.. కథ.. కథనం.. క్యారెక్టరైజేషన్లు అంటూ ఏమీ పట్టించుకోం. కానీ ఇక్కడ పెద్దగా నవ్వులు పండకపోవడంతో.. ఇంత సిల్లీ కథతో సినిమా తీశారేంటి.. అసలేం చెప్పదలుచుకున్నారీ మూవీతో.. హీరో క్యారెక్టర్ని అలా తయారు చేశారేంటి.. అంటూ రకరకాల సందేహాలు రేకెత్తుతాయి. చాల్లు లైట్ అన్నట్లు కనిపించే వ్యక్తులకు కూడా లోపల ఎమోషన్లు ఉంటాయని.. కానీ బయటపడరని చెప్పడం ఈ సినిమా ఉద్దేశం. కానీ దాన్ని సరిగా ఎస్టాబ్లిష్ చేయలేదు. ఆఖర్లో చిన్న సెంటిమెంట్ డ్రామా ట్రై చేశారు అది పెద్దగా వర్కవుట్ కాలేదు. ఒక డైరెక్టర్ సినిమా తీయడానికి పడే పాట్ల మీద నడిచే చిత్రమిది. కానీ అతను సినిమా తీసే విధానం అదీ చాలా సిల్లీగా అనిపిస్తుంది. చివరికేమో ఆ చిత్రం బ్లాక్ బస్టర్ అయినట్లు చూపిస్తారు. తెర మీద తీయబడే సినిమాను చూస్తూ కలిగిన ఫీలింగే 'ఫంకీ' మూవీని చూస్తున్నపుడు కూడా కలుగుతుంది. ఫలితం గురించి మాట్లాడ్డం అనవసరం.

**నటీనటులు:** విశ్వక్సేన్ మంచి పెర్ఫామరే కానీ.. అనుదీప్ కేవీ శైలి అతడికి సరిపడలేదు. అతను సిన్సియర్ ఎఫర్ట్ పెట్టినా... అక్కడక్కడా కొంత నవ్వించగలిగినా.. కోమల్ పాత్రలో పూర్తి స్థాయిలో కుదురుకోలేకపోయాడు. తనకు నప్పని చొక్కాను తొడుక్కున్నట్లు అనిపిస్తుంది. కాయదు లోహర్ అందంగా ఉంది. హుషారుగా నటించింది. తన వరకు ఆమె ఆకట్టుకుంది. ఈ చిత్రానికి హైలైట్ ఆమే అని చెప్పొచ్చు. నరేష్ ప్రతిభను అనుదీప్ అంతగా ఉపయోగించుకోలేదు. ఆయన పాత్ర.. నటన సోసోగా అనిపిస్తాయి. సంపత్ కూడా అంతే. 'లిటిల్ హార్ట్స్' ఫేమ్ జయకృష్ణ పర్వాలేదనిపించాడు. అసిస్టెంట్ డైరెక్టర్లుగా నటించిన ఆర్టిస్టులు బాగా చేశారు. ఈశ్వరీ రావు ఓకే.

**సాంకేతిక వర్గం:** భీమ్స్ సిసిరోలియో సంగీతం ఓ మోస్తరుగా అనిపిస్తుంది. హీరో హీరోయిన్ల మధ్య వచ్చే తొలి పాట వినసొంపుగా ఉంది. అది 'బలగం'లోని 'పొట్టి పిల్లా' పాటను గుర్తుకు తెస్తుంది. మిగతా పాటలు జస్ట్ ఓకే అనిపిస్తాయి. భీమ్స్ నేపథ్య సంగీతం బాగానే సాగింది. సురేష్ సారంగం ఛాయాగ్రహణం ఆకట్టుకుంటుంది. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ అనుదీప్ కేవీ.. తన శైలిని మార్చాల్సిన అవసరాన్ని 'ఫంకీ' గుర్తు చేస్తుంది. ఒక జోక్ మొదలైనపుడే.. అదెలా ముగుస్తుందో ప్రేక్షకుడు అంచనా వేస్తున్నాడంటే తన కామెడీ ఒకే శైలిలో నడుస్తోందని.. రిపిటీటివ్ అవుతోందని అర్థం. చాలా త్వరగా తన కామెడీకి ఎక్స్‌పైరీ డేట్ వచ్చేసిందా అనిపిస్తుంది 'ఫంకీ' చూస్తుంటే. విడివిడిగా కొన్ని జోకులు బాగున్నా.. సినిమాను ఒక ఫ్లోలో నడిపించడంలో అనుదీప్ ఫెయిలయ్యాడు.

# 'ది ప్యారడైజ్'..ఆ ట్రాప్‌లో చిక్కని నేచురల్ స్టార్!



టాలీవుడ్ టు బాలీవుడ్ వరకు ఎక్కడ విన్నా పాన్ ఇండియా సినిమాల ముచ్చట్లే వినిపిస్తున్నాయి. పాన్ ఇండియా సినిమాలే కనిపిస్తున్నాయి. మునుపెన్నడూ లేనంతగా భారీ సినిమాల నిర్మాణం పెరగడంతో ప్రతి స్టార్ హీరో పాన్ ఇండియా అంటున్నాడు. అంత వరకు బాగానే ఉంది కానీ గత కొంత కాలంగా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ అనిపించుకున్న ప్రతి సినిమాకు ఇప్పుడు సీక్వెల్స్ అంటూ పార్ట్‌లు పార్ట్‌లు తెరపైకి తీసుకురావడం ట్రెండ్‌గా మారింది. చాలా వరకు ఈ మధ్య సీక్వెల్స్ గోల మరీ ఎక్కువైపోతోంది. ప్రతి బ్లాక్ బస్టర్‌కు సీక్వెల్‌ని తెరపైకి తీసుకొస్తుండటంతో ఎక్కడ విన్నా ఇవే పేర్లు వినిపిస్తున్నాయి.అంతే కాకుండా ఏ క్రేజీ హీరో భారీ సినిమా మొదలు పెట్టినా దానికి కొనసాగింపుగా సీక్వెల్ ఉంటుందనే ప్రచారం జోరందుకుంటోంది. సీక్వెల్స్ విషయంలో కొంత మంది మాత్రమే విజయం సాధించడం, మిగతా వారు బాక్సాఫీస్ వద్ద తడబడటంతో ఈ ట్రెండ్‌ని ఎక్కువ మంది ఫాలో కావడానికి కొంత జంకుతున్నారు. తెలుగులో -బాహుబలి-తో జక్కన్న ఈ ట్రెండ్‌కు శ్రీకారం చుట్టడం తెలిసిందే. ఆ తరువాత అదే స్థాయిలో దీన్ని కొనసాగించిన డైరెక్టర్స్ ప్రశాంత్ నీల్, సుకుమార్. ప్రశాంత్ నీల్ -కేజీఎఫ్-, కేజీఎఫ్ 2-లని తెరకెక్కించి బ్యాక్‌టు బ్యాక్ బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.అదే పంథాలో సుకుమార్ -పుష్ప-, -పుష్ప2- చేయడం అవి పాన్ ఇండియా వైడ్‌గా భారీ బ్లాక్ బస్టర్లు కావడం చూశాం. దీంతో ప్రస్తుతం అండర్ ప్రొడక్షన్‌లో ఉన్న కొన్ని క్రేజీ మూవీస్ కూడా పార్ట్ 1, పార్ట్ 2లుగా రాబోతున్నాయని, అందులో నేచురల్ స్టార్ నాని నటిస్తున్న రా, అండ్ రస్టిక్ యాక్షన్ డ్రామా -ది ప్యారడైజ్- కూడా రెండు భాగాలుగా రానుందని ప్రచారం మొదలైంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఆ ట్రెండ్‌ని నాని ఫాలో కావడం లేదని, ఈ క్రేజీ ట్రెండ్‌కు గట్టి బ్రేక్ వేశారని తెలిసింది. హైప్ కోసం లేదా అదనపు లాభాల కోసం మూడు గంటల నిడివితో ఇంటెన్స్ గ్రిప్పింగ్ డ్రామాగా సాగే సినిమాను రెండు భాగాలుగా విడగొట్టే ట్రెండ్‌కు నాని బ్రేక్ వేశాడు.హీరో నేచురల్ స్టార్ నాని తాజా నిర్ణయంతో ఆడియన్స్, ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకుని మంచి నిర్ణయం తీసుకున్నాడని ప్రశంసిస్తున్నారట. కొంత మందికి మాత్రమే సక్సెస్‌లని అందించి సాధ్యమైన సీక్వెల్స్ సంస్కృతి మరెందరిలో భారంగా మారింది. ఈ ట్రాప్‌లో పడకుండా నాని సేఫ్‌గా ఎస్కేప్ అయ్యాడని, సరైన నిర్ణయం తీసుకున్నాడని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. ఇదిలా ఉంటే 80వ దశకంలో సికింద్రాబాద్ ఏరియాలోని ఓ వర్గం సామాజిక వివక్షకు గురై తమ హక్కుల కోసం చేసిన పోరాటం నేపథ్యంలో దీన్ని తెరకెక్కిస్తున్నాడు శ్రీకాంత్ ఓదెల.-దసరా- వంటి బ్లాక్ బస్టర్ తరువాత మరోసారి నాని, శ్రీకాంత్ ఓదెల, సుధాకర్ చెరుకూరి కలిసి చేస్తున్న సినిమా కావడంతో దీనిపై సహజంగానే అంచనాలు ఏర్పడ్డాయి. ఇది కడుపుమండిన కాకుల కథ అంటూ రిలీజ్ చేసిన ఫస్ట్ వీడియో సినిమా ఎంత రఫ్టిగా, రాగా ఉంటుందో స్పష్టం చేసింది. నాని రెండు జడలు వేసుకుని విచిత్రమైన గెటప్‌లో నటిస్తున్న ఈ మూవీని ముందు మార్చి 26న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ ఇప్పుడు ఆగస్టు 21కి పోస్ట్ పోన్ చేయడం జరిగింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM